


RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 132 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | గురువారం - 02 - జులై - 2026 | వెల రూ. 5 /-

పాలనపై చర్చకు సిద్ధం..
## తేదీ చెప్పండి
– రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్




- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటన
- తేదీ, సమయం ఖరారు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేసిన కేటీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించ లేకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని వెల్లడి

»2

## బండి భగీరథ్ పోక్సో కేసు
- బాధితురాలికి హైకోర్టు నోటీసులు



- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ
- బాధితురాలి వాదన వినేందుకు ఆమెకు నోటీసులు జారీ
- కేసు విచారణను ఎల్లుండికి వాయిదా వేసిన హైకోర్టు
- ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్



# హైదరాబాద్ ట్రాఫిక్ కు AI కౌంటర్..!



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనలాగ్, మెగా ఇంజనీరింగ్ సంస్థలకు సూచించారు. అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు.

2

- నిరంతర అభ్యాసం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు స్వయంగా పరిష్కారాలు చూపే సరికొత్త టెక్నాలజీ
- వాతావరణ మార్పులు, అత్యవసర వాహనాల రాకపో- కలకు అనుగుణంగా మారనున్న సిగ్నలింగ్ విధానం
- భాగ్యనగరంలో 'కాగ్నిటివ్ సిటీ' రూపకల్పన కోసం అనలాగ్, ఎంఈఐఎల్ సంస్థల మధ్య కీలక ఒప్పందం
- కేవలం ప్రోగ్రామింగ్‌కే పరిమితం కాకుండా వాస్తవిక పరిస్థితులను బట్టి స్పందించే నెక్స్ట్ జనరేషన్ వ్యవస్థ

## రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో 'పీఎం/సీఎం తొలగింపు' బిల్లు?



- పీఎం, సీఎంల పదవులపై 130వ రాజ్యాంగ సవరణ బిల్లు వచ్చే అవకాశం
- 30 రోజులకు పైగా అరెస్టులో ఉంటే పదవి రద్దు చేయాలని ప్రతిపాదన
- జేపీసీ నివేదిక తర్వాత వర్షాకాల సమావేశాల్లో బిల్లు వచ్చే అవకాశం
- రాజ్యాంగ సవరణకు ప్రత్యేక మెజారిటీ అవసరం
- ప్రాంతీయ పార్టీల మద్దతు బిల్లు భవితవ్యాన్ని నిర్ణయించే అవకాశం

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల పదవులకు సంబంధించి కీలక రాజ్యాంగ సవరణకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. 130వ రాజ్యాంగ సవరణ బిల్లును రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. అవినీతి వంటి తీవ్రమైన కేసుల్లో ప్రధాని లేదా సీఎం అరెస్టై 30 రోజులకు పైగా జైలులో ఉంటే వారి పదవిని రద్దు చేయాలన్నదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. గతేడాది ప్రవేశపెట్టిన ఈ బిల్లును ప్రతిపక్షాల..

2

కాంగ్రెస్ పార్టీలో
# అసమ్మతి సెగలు

**రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు**

యాదగిరిగుట్ట దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు గురించి తనకు సమాచారం ఇవ్వలేదన్న రాజగోపాల్ రెడ్డి

ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని సీఎంపై విమర్శలు

కాంగ్రెస్ పార్టీలో అసలైన కాంగ్రెసోళ్లు ఎక్కడున్నారని ప్రశ్న



**నేటి శుభోదయ, హైదరాబాద్ :**
యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన కార్యవర్గ ఏర్పాటుకు సంబంధించి తనకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని సొంత కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గం యాదాద్రి జిల్లాలోనే ఉన్నప్పటికీ తనకు సమాచారం ఇవ్వలేదని విమర్శించారు. ఏకపక్ష నిర్ణయాలు ....

»2

## వాట్సాప్ కొత్త ఫీచర్‌పై కేంద్రం ఆందోళన..
- మోసాలకు ఆస్కారం!



- వాట్సాప్ కొత్త యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం పరిశీలన
- మోసాలు, ఫేక్ ప్రొఫైల్స్ పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన
- ఫోన్ నంబర్ లేకుండానే ఇతరులతో కనెక్ట్ అయ్యే సదుపాయమిది
- భద్రతా చర్యలు తీసుకున్నామంటున్న వాట్సాప్ యాజమాన్యం

రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై వేర్వేరు లెక్కలు చెప్పారు
## ఎవరి లెక్కలు నిజం..?
- హరీశ్ రావు



- శిల్పకళావేదిక సాక్షిగా రేవంత్, భట్టి విక్రమార్క అబద్ధాలు చెప్పారన్న హరీశ్
- రైతుల కోసం రూ.1.56 లక్షలు ఖర్చు చేశామని భట్టి చెప్పారని వెల్లడి
- రూ.1.75 లక్షలు ఖర్చు చేశామని రేవంత్ చెప్పారని ఎద్దేవా

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు ..

2

# కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ.. ఈసీకి 700 ఫిర్యాదులు



- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై అభ్యంతరం
- కేంద్ర ఎన్నికల సంఘానికి దాదాపు 700 అభ్యంతరాలు
- ఫిర్యాదు చేసిన వారిలో అత్యధికం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే
- అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్న ఈసీ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో 'తెలంగాణ రాష్ట్ర సమితి'గా ...

»2



# హైదరాబాద్ ట్రాఫిక్ కు AI కౌంటర్..!

మొదటిపేజీ తరువాయి..
ఈ రెండు సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో దేశంలో అమలు చేయనున్న ఫిజికల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థపై సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికతతో అనుసంధానం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యంత్రాల ద్వారా వాస్తవిక పరిస్థితులను గ్రహించడం, పరిస్థితులను అర్థం చేసుకుని దానికి అనుగుణంగా చర్యలు తీసుకునే సామర్థ్యం కలిగిన ఫిజికల్ ఇంటెలిజెన్స్ విధానాన్ని అనలాగ్ ప్రతినిధులు ఈ సమావేశంలో వివరించారు. ఈ విధానం ముందుగా నిర్దేశించిన ప్రోగ్రామింగ్‌పై ఆధార పడకుండా, నిరంతర అభ్యాసం ద్వారా స్వయంగా అభివృద్ధి చెందే వ్యవస్థ అని వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే ఈ సాంకేతిక వ్యవస్థ పూర్తిగా నెక్స్ట్ జనరేషన్ ఇంటెలిజెన్స్ సదుపాయమని పేర్కొంటూ హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలు, వాటి ప్రయోజనాలను సమావేశంలో తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఏ రకంగా తోడ్పుతుందన్న అంశాలను తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, ఇతర లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. ఈ ఫిజికల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థపై అనలాగ్ సంస్థకు, ఎంఈఐఎల్‌కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని ముఖ్యమంత్రి సమక్షంలో సంస్థలు పరస్పరం అందజేసుకున్నాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా అనలాగ్ ప్రాథమికంగా ఈ మేరకు అంగీకారం తెలిపింది.

# రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో 'పీఎం/సీఎం తొలగింపు' బిల్లు?

మొదటిపేజీ తరువాయి..
డిమాండ్ మేరకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపారు. జేపీసీ నివేదిక సమర్పించిన తర్వాత ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లే అవకాశముందని సమాచారం. ఈ బిల్లు రాజ్యాంగ సవరణకు సంబంధించినది కావడంతో ప్రత్యేక మెజారిటీ అవసరం. లోక్‌సభ, రాజ్యసభల్లో హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది మద్దతు తెలపాలి. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 నిబంధనలను కూడా పాటించాల్సి ఉంటుంది. గతంలో ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ అత్యున్నత ప్రజాప్రతినిధుల పదవులకు సంబంధించిన అంశం కావడంతో మరింత పరిశీలన అవసరమని అప్పట్లో వాదించాయి. గతేడాదితో పోలిస్తే పార్లమెంట్‌లో ఎన్డీయే బలం పెరిగింది. అయినప్పటికీ రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడొంతుల మెజారిటీ మాత్రం ఇంకా లేదు. అందుకే బీజేడీ, వైఎస్సార్‌సీపీ వంటి ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ బిల్లుకు అవి మద్దతు ఇస్తాయా లేదా అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వాటి నిర్ణయంపైనే బిల్లు భవితవ్యం ఆధారపడే అవకాశముంది.

# కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు

## - రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు



మొదటిపేజీ తరువాయి..
తీసుకోవడం దారుణమన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. రేవంత్‌కు షోఆఫ్స్ ఎక్కువయ్యాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఎమ్మెల్యేనైన తనను సంప్రదించి ఉంటే తన నియోజకవర్గం నుంచి ఒక సభ్యుడినైనా బోర్డులో చేర్పించుకునేవాడినని, కనీస ఇంగితజ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఏకపక్ష పోకడలు నచ్చకనే నల్గొండలో జరిగిన ముఖ్యమంత్రి సభకు తాను వెళ్లలేదని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటున్నా తమకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. అసలు కాంగ్రెస్‌లో ఒరిజినల్ కాంగ్రెసోళ్లు ఎక్కడున్నారని, ఎక్కడెక్కడి నుంచో కొత్తవాళ్లు వచ్చి అంతా వాళ్లే నడుపుతున్నారని దుయ్యబట్టారు. సీనియర్లను ఎలా గౌరవించాలో కూడా తెలియడం లేదని, నాడు తెలంగాణ కోసం కొట్లాడిన ఒరిజినల్ లీడర్లు రోజురోజుకీ కనుమరుగవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి

## – రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

మొదటిపేజీ తరువాయి..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత పాలన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. ఈ చర్చకు సంబంధించిన తేదీ, సమయాన్ని ఖరారు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గడువులో సగం కాలం పూర్తయినా, చెప్పుకోవడానికి ఒక్క విజయం కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వరి సాగు 2014–15 నాటికి ఉన్న 26 లక్షల హెక్టార్ల నుంచి, పాలన ముగిసే సమయానికి 59 లక్షల హెక్టార్లకు పెరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి 72 సార్లు ఢిల్లీ పర్యటనలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ, ప్రెస్ క్లబ్ లేదా జూబ్లీహిల్స్ ప్యాలెస్.. వేదిక ఏదైనా చర్చకు తాను వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చర్చకు రేవంత్ రెడ్డి లేదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చినా తనకు అభ్యంతరం లేదన్నారు. "ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా నిరూపించడంలో నేను విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను" అని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు - బాధితురాలికి హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి.. పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పూ చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని బాధితురాలికి నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో బండి భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. అనంతరం పరారైన అతణ్ని మే 16న పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా ఈ నెల 20 నుంచి 24 వరకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. గడువు ముగియడంతో గత వారం మళ్లీ చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రస్తుతం రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఎల్లుండి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

## రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై వేర్వేరు లెక్కలు చెప్పారు

# ఎవరి లెక్కలు నిజం..? - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి.. చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో షరతులు లేని రూ.2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసిన రైతు మోసాలపై అసెంబ్లీతో పాటు ఏ వేదికపైనైనా చర్చకు తాము సిద్ధమంటూ సవాల్ విసిరారు.

# కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

## - ఈసీకి 700 ఫిర్యాదులు

మొదటిపేజీ తరువాయి..
ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో 'టీఆర్ఎస్' కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# వాట్సాప్ కొత్త ఫీచర్‌పై కేంద్రం ఆందోళన..

## - మోసాలకు ఆస్కారం!

మొదటిపేజీ తరువాయి..
మెటా యాజమాన్యంలోని వాట్సాప్ ఇటీవల ప్రవేశపెట్టిన 'యూజర్‌నేమ్' ఫీచర్‌పై భారత ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ కొత్త ఫీచర్ ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ ప్రొఫైల్స్‌తో ఇతరులను మోసగించడం (ఇంపర్సొనేషన్) వంటివి పెరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టినట్లు బుధవారం వెలువడిన పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. వాట్సాప్ ఈ యూజర్‌నేమ్ ఫీచర్‌ను జూన్ 29న ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసింది. దీనివల్ల వినియోగదారులు తమ ఫోన్ నంబర్లను బహిర్గతం చేయకుండానే, కేవలం యూజర్‌నేమ్ ద్వారా ఇతరులతో సంభాషించే అవకాశం ఉంటుంది. ఇది వినియోగదారుల గోప్యతను మరింత మెరుగుపరుస్తుందని, ముఖ్యంగా స్పామ్ కాల్స్, సిమ్–స్వాపింగ్ వంటి ముప్పుల నుంచి రక్షణ కల్పిస్తుందని వాట్సాప్ పేర్కొంది. ప్రముఖులు, ప్రభుత్వ సంస్థల పేర్లతో నకిలీ ఖాతాలు సృష్టించకుండా ఉండేందుకు కొన్ని పేర్లను ముందస్తుగా రిజర్వ్ చేసినట్లు కూడా సంస్థ వెల్లడించింది. అయితే, ఈ ఫీచర్‌పై ప్రభుత్వ వర్గాలు పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. 50 కోట్లకు పైగా వినియోగదారులతో వాట్సాప్‌కు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న నేపథ్యంలో, ఈ మార్పులపై ఆందోళన నెలకొంది. మోసగాళ్లు బ్యాంకులు, పాపులర్ బ్రాండ్లు లేదా ప్రముఖుల పేర్లను పోలిన యూజర్‌నేమ్‌లను సృష్టించి సామాన్యులను మోసగించే ప్రమాదం ఉందని అధికారులు విశ్లేషిస్తున్నారు. "ఈ అంశంలో భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సింది వాట్సాప్ యాజమాన్యమే" అని ఓ అధికారి స్పష్టం చేశారు. గతంలో పరీక్షల పేపర్ల లీకేజీ ఉదంతాల్లో టెలిగ్రామ్‌పై కేంద్రం కఠిన చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదే తరహాలో, యూజర్‌నేమ్ ఫీచర్ దుర్వినియోగాన్ని అరికట్టడంలో విఫలమైతే వాట్సాప్ మాతృసంస్థ మెటాకు నోటీసులు జారీ చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం ఈ ఫీచర్‌కు సంబంధించిన భద్రతా ప్రమాణాలను నిశితంగా సమీక్షిస్తోంది. వినియోగదారుల గోప్యత మరియు సైబర్ భద్రత మధ్య సమతుల్యత సాధించే వరకూ ఈ విషయంలో ఉత్కంఠ కొనసాగే అవకాశం ఉంది.

## పోతునూర్ అంగన్‌వాడీలో చిన్నారులకు బట్టల పంపిణీ

**నిజామాబాద్, నేటి శుభోదయ :** పొతునూరు అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు బుధవారం గ్రామ సర్పంచ్ మైపాల్ బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యం, విద్యకు అంగన్‌వాడీలు ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి చిన్నారికి చేరేలా చర్యలు తీసుకుంటామని, పిల్లల అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్ లావణ్య, ఆయమ్మ



జామ్మేలత తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ సాయి పేటలో దర్గా రహదారి నిర్మాణ పని ప్రారంభోత్సవం

**తిరుమలాయపాలెం , నేటి శుభోదయ :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో దర్గాకు పోవు రహదారి నిర్మాణపని మొదలుపెట్టారు . రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ నాయకులు రామస హయం నరేష్ రెడ్డి సహకారంతో మంజూరైన ఆర్ అండ్ బి రోడ్డు నుండి దర్గా వరకు రహదారి నిర్మాణ పనులను హైదర్ సాయి పేట గ్రామ సర్పంచ్ బానోత్ చీమ్లా నాయక్ మరియు ఉప సర్పంచ్ మందడి జ్యోతి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు దాసరి నాగయ్య, మద్దిని వెంకన్న, కుర్నెల్లి మోహన్ రావు, భూక్య శంకర్, దాసరి గురు ప్రసాద్, ఎస్కే మహబూబ్ అలీ, ఖాదర్ మియా, గఫూర్



మియా, సునావత్ శ్రీను, గ్రామపంచాయతీ సిబ్బంది భూక్య రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు ఎంపిక నిరుద్యోగులకు అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఖమ్మం, నేటి శుభోదయ :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థ ప్రతీ ఏటా క్రీడా పోటీలను నిర్వహిస్తోంది. భారత మహిళల అంతర్గత రక్షణలో భాగంగా హెచ్‌సీఎల్ ఫౌండేషన్ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఈ పోటీలను నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఆర్థిక సహాయం, ఉచిత క్రీడా కిట్లు సమకూర్చడంతో పాటు ఉన్నత స్థాయి శిక్షణను అందిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖమ్మం స్టేషన్ రోడ్‌లోని గవర్నమెంట్ బాలికల హైస్కూల్ విద్యార్థిని బొంతు సాయి శివాని, ఇందిరానగర్ హైస్కూల్ విద్యార్థిని ఉప్పల కావ్య తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు భూపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఈ నెల 12వ తారీకు నుండి 14వ తారీకు వరకు న్యూఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులను ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ పరంగా ప్రభుత్వ పాఠశాలల్లో టేబుల్ టెన్నిస్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించామని, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత సౌకర్యాలు ఏర్పాటు చేసి అత్యున్నత క్రీడాకారులను తయారు చేయడానికి మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని తెలిపారు.జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చొరవతో ప్రభుత్వ పాఠశాలల విద్యా



ర్థులకు అన్ని క్రీడాంశాల్లో షెడ్యూల్ ప్రకారం ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆ శిక్షణలో తర్ఫీదు పొంది అత్యున్నత ప్రమాణాలు ప్రదర్శించిన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈరోజు జాతీయ స్థాయికి ప్రభుత్వ పాఠశాలల బాలికలు ఎంపిక కావడం చాలా అభినందనీయమని పేర్కొంటూ, ఇందుకు గాను కోచ్ సాంబమూర్తి చేసిన నిర్విరామ కృషిని జిల్లా క్రీడా అధికారి, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.కోచ్ సాంబమూర్తి మాట్లాడుతూ ఈ క్రీడాకారులు ఈ నెల 12 నుండి 14 వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఎంపిక పట్ల ఇందిరానగర్, ప్రభుత్వ బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెడ్‌మాస్టర్స్), అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, తోటి క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నవాబ్‌పేటలో స్వచ్ఛ ట్రక్ ప్రారంభం..

### ప్రభుత్వ పాఠశాలల్లో బాత్రూమ్‌ల పరిశుభ్రతకు శ్రీకారం

- **పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం**
- **నవాబ్పేట్ మండల సర్పంచ్ నరసింహారెడ్డి**
- **బిజెపి మండల అధ్యక్షుడు చంద్రకాంత్**

**వికారాబాద్, నేటి శుభోదయ :** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ద్వారా ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా నవాబ్‌పేట మండలానికి కేటాయించిన “స్వచ్ఛ ట్రక్”ను మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం ప్రారంభించారు.ఈ స్వచ్ఛ ట్రక్ ద్వారా నవాబ్‌పేట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బాత్రూమ్‌లను ప్రతిరోజూ శుభ్రపరచేలా చర్యలు చేపట్టారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, బీజేపీ నాయకులు, యువ మోర్చా ప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.పాఠశాలల పరిశుభ్రతకు తీసుకున్న ఈ






చర్య విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు మంచి విద్యా వాతావరణం ఏర్పడేందుకు దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.“పరిశుభ్రమైన పాఠశాల.. ఆరోగ్యవంతమైన విద్యార్థులకు తొలి అడుగు”

## పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అందరూ భాగస్వామ్యం కావాలి

### : కమీషనర్ సునీల్ దత్



**ఖమ్మం, నేటి శుభోదయ :** పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అందరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని డా,, బిఆర్. అంబేద్కర్ మహిళ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, చెట్ల ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాలు, రోడ్లకిరువైపులా సామూహికంగా మొక్కలు నాటే డ్రైవ్‌లు చేపడతామన్నారు.కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, కాలేజ్ ప్రిన్సిపాల్ యం. రాజలక్ష్మి , వైస్ ప్రిన్సిపాల్ డా, బి. కనకవల్లి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్ పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

- **32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు రికవరీ**
- **మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టౌన్ ఏసీపీ రమణమూర్తి, సీసీఎస్ ఏసీపీ సర్వర్**



**ఖమ్మం, నేటి శుభోదయ :** గత కొన్ని నెలలుగా రాత్రి పూట తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం సాయంత్రం నగరంలోని కిన్నెర హోటల్ ఎదురుగా వున్న పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్, సిసిఎస్ పోలీసులకు అనుమానస్పదంగా కనిపించిన ఆత్కూరు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా సెన్టింగ్ వర్కర్ అయిన నిందితుడు కంబంపాటి ఏసోబు అలియాస్ కందుల సురేష్ రెడ్డి, 45సం ను అదుపులోకి తీసుకొని విచారించగా గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్టాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళల్లో దొంగతనాలు చేసి, పలుసార్లు జైలు శిక్షలు అను భవించాడని ,ఇతనిపై గతంలో 22 దొంగతనాల కేసులలో నిందితుడు గా ఉన్నట్లు తెలిపారు. నిందితుడు నుండి 32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు, 40 వేల రూపాయల విలువ చేసే వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. గత సంవత్సరం నుండి వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో చేసిన దొంగతనాల వివరాల ప్రకారం... ఖమ్మం 2వ టౌన్–4 , ఖానాపురం హవేలీ –3, వేంసూరు–1, విఎం బంజర –1, చిల్లకల్లు –1, తిరువూరు –1 ల్లో దొంగతనాలు చేసాడని ఏసీపీ తెలిపారు.సమావేశంలో ఇన్స్పెక్టర్లు, కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా తోడేటి జన్మదిన వేడుకలు



**ఖమ్మం , నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలో గల 42వ డివిజన్ కు చెందిన బి.ఆర్.యస్ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ జన్మదిన వేడుకలు స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఘనంగా మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా వేడుక నిర్వహించిన అభిమానులు తోడేటి సేవలను కొనియాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకు వెళ్తూ సత్వర పరిష్కారానికై కృషి చేసే తోడేటి లింగరాజు యాదవ్ మా మద్య వుండటం మా డివిజన్ ప్రజలు చేసుకున్న అదృష్టం అంటూ పలువురు తోడేటి చిత్తశుద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దిశ హాస్పటల్ డాక్టర్ క్రాంతి రణదేవ్ హాజరై తోడేటిని అభినందించారు. డివిజన్ లోని ప్రముఖులు యం.డి. ముజాహిద్, కనకం శేఖర్, నయూమ్, సోహెల్, సుడా డైరెక్టర్ దొంగల తిరపతిరావు, చిలకల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, జలగం రామక్రిష్ణ, సుభాని, కె.నరేష్, పి.యాదగిరి, శైలజ, జానీ, ధనలక్ష్మి , మమత, తజ్ముల్లా, ఛోటీ, యం.డి.హుస్సేన్, సతీష్‌లతో పాటు స్థానిక యువత పాల్గొని లింగరాజు యాదవ్ కు శుభాకాంక్షలు అందజేశారు. జిల్లా బీ.ఆర్.యస్ నాయకులు కొందరు ఫోన్లో అభినందనలు తెలియజేశారు.

## జమలాపురం బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల, మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్



**ఖమ్మం , నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలో జమలాపురం గ్రామంలో బుధవారం జరిగిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మైలవరం తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మంత్రి తుమ్మలకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తుమ్మల, వసంత లకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతోపాటు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## జయమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో ప్రముఖ వ్యాపారవేత్త మలిశెట్టి వెంకటేశ్వర్లు (గీతా వెంకన్న) సతీమణి జయమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జయమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు.ఆమె అకాల మృతి బాధాకరమని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.ఆమె భర్త వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు,స్వర్గీయ జయమ్మ ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## కాంగ్రెస్‌లోకి చేరికల జోరు

- **ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీఆర్ఎస్, సీపీఎం ముఖ్య నేతలు**
- **కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి**



**ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ :** మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీపీఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీఆర్ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజ, అరేంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఘన సత్కారం



**ఖమ్మం, నేటి శుభోదయ :** డాక్టర్స్ డే సందర్భంగా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నందుకు డాక్టర్ పేర్ల హర్ష తేజ, డాక్టర్ పేర్ల నవ్య శ్రీ లలిత, డాక్టర్ గట్టినేని సురేష్, డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, డాక్టర్ కొల్లు శ్రీహర్ష, డాక్టర్ దోగిపర్తి కృష్ణ సుమంత్, డాక్టర్ రాఘవేంద్ర గుమ్మడి డాక్టర్ చావా సృజన, డాక్టర్ యస్మితలను దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.అదే విధంగా సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ కన్నెకంటి శివరామ కృష్ణ, సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ గురునాథరావు, అలాగే ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ పత్తి గణేష్లను కూడా డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్య మైనవని, ముఖ్యంగా విశ్రాంత పోలీసు అధికారుల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ, సంఘ కోశాధికారి కే. సోమయ్య, ఉపాధ్యక్షులు ఎస్. సంజీవ రావు, బి. నాగేశ్వరరావు, విశ్రాంత అదనపు ఎస్పీలు బి. అశోక్ కుమార్, ఆర్. సాయిబాబా, విశ్రాంత అధికారులు ఎం. ప్రసాద్ రావు, వైభోగేశ్వరరావు, ఎన్.వి.జి.కె. ప్రసాద్, డి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, కార్యాలయ సిబ్బంది



**ఖమ్మం, నేటి శుభోదయ :** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా లో ని, ప్రోగ్రాం ఆఫీసర్స్ కి , ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అత్యంత విలువైనవని పేర్కొన్నారు. జిల్లాలోని వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది, కృషితో, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నీ జిల్లాను ముందంజలో ఉంచాలని కోరడం జరిగింది. అనారోగ్య సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ, తమ వ్యక్తిగత జీవితాన్ని సైతం పక్కన బెట్టి నిరంతరం సేవలందిస్తున్న ప్రతి వైద్యుడు సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధుల సమయంలో వైద్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన మాట్లాడుతూ రోగుల పట్ల మానవీయ దృక్పథంతో, నిబద్ధతతో, సేవాభావంతో వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యుని బాధ్యత అని తెలిపారు. ప్రజలు కూడా వైద్యుల పట్ల గౌరవం, విశ్వాసం కలిగి వైద్య సూచనలను పాటించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లాలో ని, ప్రోగ్రాం ఆఫీసర్స్ ల ను, పూల మొక్కలు, శాలువాలతో సత్కరించి,అనంతరం వైద్యులు రోగులకు మరింత నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుమాధవ్ రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మోతియా, ఏవో మమత, డెమో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డెమో కెవి రాజు, సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు,హెచ్ ఈ ఓ పుల్లయ్య, డివిఎల్ఎం రమణ,ఎస్ ఓ వీరయ్య, డి డి ఎం నాగరాజు, డిపిఓ దుర్గ, డిపిహెచ్ఎన్ఓ శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ ఖాదర్ బి,ప్రభుత్వ వైద్యులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి : భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్.

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** వర్షాకాలంలో ఇసుక లారీల రాకపోకల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు భద్రతకు భంగం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ సూచించారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎస్ఎండీసీ) అధికారులతో పాటు ఇసుక క్వారీ నిర్వాహకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ఇసుక లారీలను ప్రధాన రహదారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ పార్కింగ్ చేయరాదని స్పష్టం చేశారు. క్వారీల వద్ద లేదా ముందుగానే గుర్తించిన అనువైన ప్రదేశాల్లోనే పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వర్షాకాలంలో రోడ్లపై బురద, ఇసుక పేరుకుపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లారీల నుంచి ఇసుక రోడ్డుపై చిందరపడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వాహనాల రాకపోకలను క్రమబద్ధంగా నిర్వహించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు.పోలీసు శాఖ సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఇసుక క్వారీ నిర్వాహకుడు, లారీ యజమాని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో టీజీఎస్ఎండీసీ అధికారులు, ఇసుక క్వారీ నిర్వాహకులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దిస్తున్నారు.



# 5 నెలల జీతం ప్రాథమిక పాఠశాలకు విరాళం



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సిరికొండ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా ప్రీ ప్రైమరీ శాంక్షన్ అయినందున మరియు విద్యార్థుల సంఖ్య పెరగడం తరగతి గదులు తక్కువ ఉండటం వల్ల అదనపు గదుల నిర్మాణానికి పూర్వ విద్యార్థి ప్రస్తుత సిరికొండ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ వారియొక్క 5 నెలల గౌరవ వేతనాన్ని ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి విరాళంగా ప్రకటించారు సర్పంచ్ గారి సేవా దృక్పథానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ మరియు ఉపాధ్యాయ బృందం,పిల్లలు వారి తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు తోటి పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు కార్యక్రమలో ఉప సర్పంచ్ శోభన్ పాల్గొన్నారు

# సర్ ప్రక్రియపై ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జిగా కమర్తపు మురళి నియామకం

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం , నేటి శుభోదయ :**
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ(సర్ ) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ గావించుటకు మాజీ సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళి ని ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జిగా నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



# సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులదే కీలకపాత్ర




**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డాక్టర్లను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ రోగుల ఆరోగ్యమే లక్ష్యంగా సేవ చేస్తున్న ప్రతి వైద్యుడు సమాజానికి నిజమైన సేవకుడని పేర్కొన్నారు.జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో వైద్యుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న పాలెపు విజయ వెంకటరమణ

**ఖమ్మం, నల్గొండ, నేటి శుభోదయ :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 44 వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పర్యవేక్షణ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు , యువనేత డైనమిక్ లీడర్ డాక్టర్ తుమ్మల యుగంధర్ సూచనల మేరకు 44 వ డివిజన్ లెనిన్ నగర్ పరిధిలోని (182)(183)(184)(185)(186)(187) బూత్ లలో సర్ సర్వే కార్యక్రమానికి హాజరై వివరాలు అడిగి తెలుసుకున్న 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఎల్ఓ లు, బిఎల్ఏ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్పల్లి నూతన విడిసి చైర్మన్ గా ఆర్మూర్ రంజిత్ ఏకగ్రీవ ఎన్నిక



# 'ప్రతి ఇంటికి పట్టా ప్రతి కుటుంబానికి ఇల్లు' నినాదంతో పోరుబాట

**కొత్తగూడెం, నేటి శుభోదయ :**
'ప్రతి ఇంటికి పట్టా ప్రతి కుటుంబానికి ఇల్లు' అనే నినాదంతో లాల్ జెండా పార్టీలు ప్రారంభించిన పోరుబాట, లక్ష్యం నెరవేరేవరకు ఆగబోదని, పేదలకు గూడు కల్పించేవరకు పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, ఇండ్లు లేని వేలాది మంది పేదలు భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చి నాలుగుగంటల పాటు ఉధృతంగా ధర్నా కొనసాగించారు. ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని ప్రజనుద్దేశించి మాట్లాడారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసేవరకు వామపక్షాల ఆధ్వర్యంలో సాగే ఈ ప్రజా ఉద్యమం ఎంతమాత్రం ఆగదని స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో జీవో నెంబర్ 76ను తక్షణమే పూర్తి స్థాయిలో అమలు చేసి, అర్హులైన నిరుపేదలందరికీ పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాల్వంచ పరిధిలోని జీవో నెంబర్లు 444, 999, 817, 727, 410 పరిధిలో దశాబ్దాలుగా నమ్ముకుని ఉన్న స్థలాలను తక్షణమే రెగ్యులరైజ్ చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు మాట్లాడుతూ పేదలు ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేత చర్యలను తక్షణమే మానుకోవాలని, ప్రభుత్వ నిరంకుశ కూల్చివేతలను పేద ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఇండ్ల స్థలాలను తక్షణమే క్రమబద్ధీకరించి వారికి చట్టబద్ధమైన హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలు నిర్మించుకున్న ఇండ్లకు వెంటనే ఇంటి నెంబర్లు జారీ చేయాలని,




తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో కలెక్టరేట్లను, ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, మున్నా లక్ష్మీకుమారి, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, రాహుల్, ఫహీమ్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, బ్రహ్మచారి, రేపాకులా శ్రీనివాస్, తుపాకుల నాగేశ్వరరావు, ఎం సతీష్, కుంజా కృష్ణ, పెద్దబోయిన సతీష్, ప్రభాకర్, భాస్కర్, వీరభద్రం, శివ, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామ డెవలప్‌మెంట్ కమిటీ (వీడీసీ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్పల్లి గ్రామ నూతన విడిసి చైర్మన్ గా ఆర్మూర్ రంజిత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన విడిసి సభ్యులు రంజిత్ ను ఘనంగా శాలువాకప్పి సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.కమిటి వివరాలు చైర్మన్: ఆర్మూర్ రంజిత్వైస్ చైర్మన్ చిలుక సాయి కృష్ణప్రధాన కార్యదర్శి: బంగారు గంగా కుమార్కోశాధికారి: మీసం శోభన్ రాజ్సహాయ కార్యదర్శులు: దాసరి గంగాధర్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చెలిమెల నవీన్, దంస రాములు, గురిజాల లింబాద్రి, శిరస్సు రాకేష్, ఎండి సంసోదిన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జంగిలోడి తండాలో ఫారెస్ట్ భూములకు ట్రెంచ్ ఏర్పాటు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** సిరికొండ మండలం రావుట్ల గ్రామ శివారులోని జంగిలోడి తండాలో ఎన్నో రోజులుగా వివాదాస్పంగా అక్రమానికి గురౌతున్న అటవీ భూములను ఎలాంటి ఆక్రమణలు జరగకుండా బుధవారం ఫారెస్ట్ శాఖ ట్రెంచ్ (అగడ్త) ఏర్పాటు చేస్తోంది.అటవీ భూముల రక్షణే ధ్యేయంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ చంద్రశేఖర్, ఏసీపీ ప్రకాష్ యాదవ్, ధర్పల్లి సీఐ, భీమ్‌గల్ సీఐలతో పాటు వివిధ మండలాల ఎస్ఐలు, అటవీ మరియు పోలీసు శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'చిన్నారులే వైద్యులైన వేళ'




**ఖమ్మం, నేటి శుభోదయ :** వైద్యాన్ని మహా యజ్ఞంగా భావించి తన వద్దకి వచ్చిన ప్రతి ప్రాణాన్ని కంటికి రెప్పలా కాచుకునే ప్రత్యక్ష దైవం వైద్యుడే అని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరెస్పాం డంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అన్నారు.నేడు జాతీయ వైద్యుల దినోత ్సవ ం సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు పలు స్కిట్ లు ప్రదర్శించి,మానవ జీవితంలో వైద్య వృత్తి గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఉ పాధ్యా యులు చిన్నారులకి వైద్యులు ఎంత విలువైన వారు అనేది వివరించారు.అనంతరం స్మార్ట్ కిడ్జ్ పాఠ శాలలోని పేరెంట్స్ మరియు వైద్య వృత్తి లో రాణిస్తూ,రోగులకు విశేష సేవలు అందిస్తున్న పలువురు వైద్యులకి మెమెంటో లతో సత్కరించటం జరిగింది.

## తడి - పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలి : కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట, నేటి శుభోదయ :** ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా అందించి పరిశుభ్ర మైన పట్టణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అలియాబాద్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తుర్కపల్లి వార్డు కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్)–2.0 మార్గదర్శకాల మేరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.యునైటెడ్ వే హైదరాబాద్, బ్యాంక్ ఆఫ్ అమెరికా హైదరాబాద్ సంస్థల సామాజిక బాధ్యత కార్యక్రమంలో ఏర్పాటు చేసిన డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ ద్వారా ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ విధానంలో ప్రాసెసింగ్ చేయడంతో పాటు స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణను మరింత పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతో డీఆర్‌సీసీ కేంద్రాన్ని ఆదర్శవంతంగా నిర్వహించి స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నూకల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు యూసుఫ్ బాబా, దాసరి రవి, దీపికా వరప్రసాద్, వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, యునైటెడ్ వే హైదరాబాద్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తుర్కపల్లి ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ల దినోత్సవం



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలను గ్రామీణ వైద్యుల సంఘం(ఆర్ ఎం పి ) (పి ఎం పి ) ఆధ్వర్యంలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. భారత రత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (బీసీ రాయ్) జయంతి,వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సంఘం మండల అధ్యక్షుడు తుమ్మ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మ రమేష్ వైద్యుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కొండంత అండ:కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు తుమ్మ రమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తూ గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా, అర్ధరాత్రి వేళల్లో కూడా రోగుల పిలుపునకు స్పందించి తక్షణ వైద్య సాయం అందిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రులు దూరంగా ఉండే గ్రామాల్లో గ్రామీణ వైద్యులే ప్రజలకు మొదటి దిక్కుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అంకితభావంతో సేవలు అందిస్తాం : గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా తాము నిరంతరం శ్రమిస్తామని తుమ్మ రమేష్ స్పష్టం చేశారు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతోనే ప్రాథమిక వైద్యం అందిస్తూ,బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆరోగ్య నియమ నిబంధనలకు కట్టుబడి, గ్రామీణ ప్రాంతాల్లో తమ సేవలను మరింత విస్తరిస్తామని ఈ సందర్భంగా సంఘం సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకల్లో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, రిపోర్టర్లు విజయ్, మహేష్ తలకొండపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు, ప్రసాద్, రవి, పాండు, సత్యం, లక్ష్మయ్య, ప్రభాకర్, మాణిక్యం, కృష్ణ, శివ కుమార్, మహేందర్, రామకృష్ణ, శేఖర్, జంగయ్య, రాజు, శారద, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి బాధ్యతలు స్వీకరించారు

**వరంగల్, నేటి శుభోదయ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన రక్షణ సేవలను అందించడానికి పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందని నూతన పోలీస్ కమిషనర్ ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతారెడ్డి అన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక మార్పు చోటుచేసుకుంది. వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేతారెడ్డి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. ప్రజలకు మరింత చేరువవుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఆమె స్పష్టం చేశారు.ఇప్పటివరకు అక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన సన్‌ప్రీత్ సింగ్ నుండి ఆమె బాధ్యతలను స్వీకరించారు. ఈ పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు నూతన కమిషనర్‌కు ఘనంగా పూల మొక్కలు అందించి, శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు.



### శాంతిభద్రతలే ప్రథమ ప్రాధాన్యం:

బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సీపీ శ్వేతారెడ్డి మీడియాతో మాట్లాడారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు మరింత చేరువవుతూ, నమ్మకమైన మరియు మెరుగైన పోలీసింగ్ సేవలను అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ప్రజల రక్షణే ధ్యేయంగా సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు : కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ గ్రామం 7వ వార్డులో గాదె మంజుల–శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.అనంతరం అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు చేరేలా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరే దిశగా అందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్ సామల జశ్వంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏళ్ళ మల్లేష్, నాయకులు అబ్బాగౌని భాస్కర్‌గౌడ్, మేడి మల్లేష్, తంటం యాదగిరి, కోడూరు దినేష్, చిలుగురి మల్లేష్, బండారి బాబు, నేమూరి రాంప్రసాద్, జమాల్పూర్ బన్సీలాల్, ముద్దం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా శ్రీ ఆద్య మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో మాస్టర్ హెల్త్ చెక్ - అప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, నేటి శుభోదయ :** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సదాశివపేట పట్టణంలోని శ్రీ ఆద్య మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్టర్ హెల్త్ చెక్–అప్ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు రవీంద్రనాథ్, అభినవ్, హరీష్ రెడ్డి ప్రజలకు ఉచిత సేవ రక్త పరీక్షలు, మాస్టర్ హెల్త్ చెకప్,ఉచితంగా బిపి మరియు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింత గోపాల్, చీల మల్లన్న, మొబీన్, సుధీర్ రెడ్డి , డాకూర్ అశోక్ గౌడ్, చిన్నాకర్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణి లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** సమాజ ఆరోగ్య పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులకు కృతజ్ఞతలను తెలియజేస్తూ త్రివేణి పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలియ జేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి భారతరత్న డాక్టర్ బిదన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వంటి కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని,చిన్ననాటి నుంచి మంచి ఆరోగ్యపు అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వైద్యుల సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, డాక్టర్ వేషధారణలు,ఆహుతులను అలరించాయి.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "వైద్యులు మానవాళికి దైవంతో సమానమని, వారి సేవలు ఎంతో అమూల్యమైనవని, సమాజానికి సేవలందిస్తున్న ప్రతి వైద్యునికి త్రివేణి పాఠశాల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకి ఆరోగ్యం పట్ల ఎంతో అవగాహనని కలిగిస్తాయని తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా త్రివేణి యాజమాన్యం డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, డాక్టర్ ప్రియాంక రెడ్డి, డాక్టర్ జాబిశెట్టి గౌతం, డాక్టర్ జాబిశెట్టి రేణుక వంటి పలువురు ప్రముఖ వైద్యులని కలిసి పుష్పగుచ్ఛాలని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం.. వైద్యుల సేవలకు ఎమ్మెల్యే అభినందన

**మల్కాజిగిరి, నేటి శుభోదయ :**
నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వేగం పెంచడంతో పాటు ప్రజాహిత కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు వైద్యుల దినోత్సవ వేడుకల్లో పాల్గొని వైద్యులను సన్మానించారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి కాలువల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం బాలసరస్వతి నగర్, కళ్యాణ్‌నగర్ ప్రాంతాల్లో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో కలిసి ఓటరు జాబితా సవరణ పనులను పరిశీలించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓల్డ్ మల్కాజిగిరిలోని శ్రీ విష్ణు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో మున్నూరు కాపు సంఘానికి గతంలో కేటాయించిన స్థలాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.డాక్టర్స్ డే సందర్భంగా మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వైద్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు దేవుడితో సమానం. నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వారి పాత్ర అమూల్యం. బాలికల్లో తీవ్రమైన వ్యాధుల నివారణకు హెచ్‌పీవీ టీకాపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ టీకా అందేలా చర్యలు చేపట్టాలి" అని సూచించారు.అనంతరం బాలసరస్వతి నగర్ మసీదు సమీపంలో రూ.2.25 లక్షలు, ఆనంద్‌బాగ్ అష్టభుజి దేవాలయం సమీపంలోని బ్లాక్–7లో రూ.7.95 లక్షలు, ఈస్ట్ ఆనంద్‌బాగ్ అనంత సరస్వతి కాలనీలో రిషి ఆసుపత్రి వెనుక రూ.7.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులను ప్రారంభించారు.





ఉప్పరగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ జిరాక్స్ కేంద్రాన్ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాల్లో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, మేనేజర్ సిరాజ్, శ్రీ విష్ణు దేవాలయం కార్యనిర్వహణ అధికారి వెంకన్న, మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, ప్రిన్సిపల్ మహాలక్ష్మి , లయన్స్ క్లబ్ సభ్యులు గంప నాగేశ్వరరావు, లింగారెడ్డి, మహేష్, దొంతి శ్రీనివాస్, డాక్టర్ ప్రతీక్‌రాజ్, డాక్టర్ కేశవనాథ్, డాక్టర్ వేణుగోపాల్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఏకే మురుగేష్, సబిత అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, కేబుల్ రమేష్, ఉపేందర్, జంగా రాజు, శ్రీనివాస్ గౌడ్, శివ గౌడ్, గౌస్ ఇమ్రాన్, లక్ష్మణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, పలువురు వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి భాగంలో సిసి రోడ్లు ప్రారంభించిన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, రేణుక చిరు

**సంగారెడ్డి , నేటి శుభోదయ :**
సదాశివపేటలోని 23వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. మరియు బోరు మోటార్లను చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ , వైస్ చైర్మన్ రేణుక చిరు వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రియ భరత్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రియ మరియు 23వ వార్డు ఇన్చార్జి శరత్ చంద్ర మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తమ వార్డులో రోడ్ల ఇబ్బంది చాలా ఎదుర్కొన్నామని నేటితో ఆ ఇబ్బంది తొలగిపోతుందని, దీనివల్ల వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శివాజీ, కౌన్సిలర్లు శంకర్ గౌడ్, సజ్జి,కో ఆప్షన్ మునిపల్లి సత్యనారాయణ, ఎగమామిడి అనంతమ్మ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజుగౌడ్ ,నాయకులు వైద్యం పవన్, రెడ్డి పరివార అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి ,గారెల తుల్జారాం, ఎరుకల సాయిలు, హైమద్, మహబూబ్, విజయ్ కుమార్, మతిన్, చోటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలానికి ముందే నాలాల అభివృద్ధి పూర్తి చేయాలి

## : కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట, నేటి శుభోదయ :**
వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలాల శుభ్రపరిచే పనులు, వరద కాలువల అభివృద్ధిని వేగవంతంగా పూర్తి చేయాలని అలియాబాద్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. పురపాలక సంఘ పరిధిలోని మజీద్‌పూర్ వార్డులో చేపడుతున్న నాలాల అభివృద్ధి పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జేసీబీ యంత్రాలతో నాలాల్లో పేరుకుపోయిన పూడిక, చెత్త, మురుగును తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేపడుతున్న పనులను పరిశీలించిన చైర్‌పర్సన్, వర్షాకాలానికి ముందే అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ అన్ని వార్డుల్లో నీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ సమస్యలు లేదా నీరు నిలిచే ప్రాంతాల సమాచారాన్ని వెంటనే పురపాలక సంఘం దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.కార్యక్రమం లో కౌన్సిలర్లు వనజ అశోక్‌రెడ్డి, జస్వంత్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం పద్ధతి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
మీరు తీసుకున్న రుణం వెంటనే చెల్లించాలని లేని పక్షంలో జప్తులు చేయాల్సి వస్తుందని, సహకార అధికారులు నోటీసులు జారీ చేశారు. అసలు తీసుకున్న రుణం ఒకటి, లేని రుణం కు నోటీసులు రావటం ఏమిటని బాధితుడు అవాక్కయ్యారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రాయగూడెం కు చెందిన కోసూరి రాజబాబు గతంలో సోసైటీ ద్వారా ద్విచక్ర వాహనం ను తీసుకున్నారు. అందుకు సంబంధించి రుణం చెల్లించారు. కొంత చెల్లించాల్సి ఉంది. కానీ సహకార సంఘం అధికారులు మాత్రం నీవు గేదె ను రుణం తీసుకున్నారని అందుకు సంబంధించి వడ్డీ తో సహా ఇప్పటికి రూ.74,329 రుణం చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేశారు. దీంతో ఖంగుతిన్న బాధితుడు బుధవారం సోసైటీ అధికారులను నిలదీశారు. లేని రుణం కు నోటీసులు ఇవ్వటం పట్ల బాధితుడు మండిపడ్డారు. ఈ విషయం పై నేలకొండపల్లి సోసైటీ మాజీ డైరెక్టర్ పోలంపల్లి నాగేశ్వరరావు బాధితుడు తో చైర్మన్ తీగ రమణయ్య ను కలిసి నోటీసుల పై ఫిర్యాదు చేశారు. చైర్మన్ తీగ రమణయ్య, కార్యదర్శి, సిబ్బందితో చర్చించారు. రికార్డులను పరిశీలించారు. సాంకేతిక లోపం వలన నోటీసులు వెళ్లినట్లు పేర్కొన్నారు. నోటీసులు రాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వటంతో బాధితుడు ఆందోళన విరమించారు.

# తహాశీల్దార్ కంచర్ల గోపన్న స్ఫూర్తితో గుర్తింపు

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
కంచర్ల గోపన్న (భక్తరామదాసు) తహాశీల్దార్ స్ఫూర్తితో రెవిన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్ విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారని పలువురు వక్తలు ప్రశంసించారు. స్థానిక రైతు వేదిక లో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. భక్తరామదాసు జన్మస్థలం లో కంచర్ల గోపన్న తరహాలోనే సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు పొందారని అన్నారు. ఆయన పుట్టిన గడ్డ మీద సేవలు అందించి ఇక్కడే పదవీ విరమణ పొందిన రవికుమార్ చాలా అదృష్టవంతుడున్నారు. ఆయన స్ఫూర్తితో సేవలు అందించారన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశాని పేర్కొన్నారు. ఉత్తమ ఉద్యోగిగా అనేక సేవలు అందించారన్నారు. ఆయన పదవీ విరమణ ఉద్యోగానికే కానీ సేవలకు కాదన్నారు. వివిధ శాఖల అధికారులు, పలు పంచాయతీ సర్పంచ్లు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహాశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏవో యం.రాధ, వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, శాఖమూరి రమేష్, వల్లాల రాధాకృష్ణ, కమదన ప్రవీణ్, ఏటుకూరి రామారావు. మారిశెట్టి వెంకటేశ్వరరావు. గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, ఆయా పంచాయతీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా సవరణకు ఎస్ఐఆర్ కీలకమని
### : వరంగల్ మండల తహసిల్దార్ శ్రీకాంత్



**వరంగల్, నేటి శుభోదయ :**
ఓటర్ల జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కీలకమని వరంగల్ మండల తహసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలో డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి ఆధ్వర్యంలో బీఎల్ఏలు ప్రత్యేకంగా ఓటర్లు జాబితా సవరణపై ఇంటింటికి సర్ పత్రాలను ఓటర్ల కు అందించారు.ఇందులో భాగంగా మండల తహసిల్దార్ శ్రీకాంత్ 15వ బూత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..పక్కాగా ఓటర్ల వివరాలు ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరి చేయడం, చనిపోయిన వారి ఓట్లను తొలగించడం, చిరునామా మారిన వారి వివరాలను అప్డేట్ చేయడం, కొత్తగా అర్హులైన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ డ్రైవ్లో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తారని ఓటర్లకు అవగాహన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు బూత్ ఇన్చార్జులు, జన్ను ప్రమోద్,జన్ను ప్రభాకర్,జన్మ శ్రీనివాస్, జన్మ ప్రశాంత్, జన్ను నరేష్, ఇస్మాయిల్, సాబీర్, మంద సన్నీ తదితరులు పాల్గొన్నారు

## దారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





**వికారాబాద్, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా దారూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవలను అందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న డాక్టర్ శాంతి, డాక్టర్ హిజారాలను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వైద్యుల సేవలను కొనియాడుతూ, సమాజానికి వారు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని సిబ్బంది అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ఆసుపత్రి సిబ్బంది పాల్గొని వైద్యుల దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## అధికారులు, సిబ్బంది సహకారం మరువలేను : వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్, నేటి శుభోదయ :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ కొనియాడారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయన పోలీస్ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అ భిన ందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వరంగల్ కమిషనరేట్‌లో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు అన్ని రకాల నేరాల నియంత్రణలో సిబ్బంది అంతా ఒకరికొకరు సమన్వయంతో పనిచేయడం పోలీసుల ప్రత్యేకత అని ప్రశంసించారు. తన పదవీ కాలంలో అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి తనకు పూర్తి స్థాయిలో సహకరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం - పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే పోలీస్ డ్యూటీ మీట్ : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే అవకాశం. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి మూడో పోలీస్ డ్యూటీ మీట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు పోలీస్ డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యంతో పాటు నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ, సాక్ష్యాధారాల పరిరక్షణ, నాణ్యమైన దర్యాప్తు ఎంతో కీలకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపాలని ఎస్పీ సూచించారు.అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. మాట్లాడుతూ, పోలీసుల విధులకు సంబంధించిన పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, సాక్ష్యాధారాల హ్యాండ్లింగ్, ప్యాకింగ్ మరియు లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాల ట్రాకింగ్, ఎక్స్‌ప్లోసివ్ హ్యాండ్లింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు అందజేయడంతో పాటు, జోనల్ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేయనున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్‌బీ డీఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐలు సురేష్, డానియెల్‌తో పాటు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి
### : అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి



**ఖమ్మం, నేటి శుభోదయ :**
అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్ల పని తీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు.బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## వంచిస్తే మూల్యం చెల్లించక తప్పదు




**ఖమ్మం, నేటి శుభోదయ :**
పేదలను వంచిస్తే ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హెచ్చరించారు. నివాస స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని పాలకులు పేదల పట్ల కక్ష సాధింపు ధోరణిని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలను విస్మరించిన కారణంగానే ప్రజలు తిరస్కరించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాను అవలంభిస్తుందని ఆరోపించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాస స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరూపయోగంగా ఉన్న ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న వారి పట్ల కక్ష సాధింపు ధోరణిలో బుల్ డోజర్లతో కూల్చివేస్తున్నారని తెలిపారు. కనీస మానవత దృక్పథం లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని కూల్చిన చోటనే పేదలకు నివాస స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం చెప్పే మాటలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోనూ పారదర్శకత లోపించిందన్నారు. పేదలకు నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దశల వారీ పోరాటాలు నిర్వహిస్తామని హేమంతరావు హెచ్చరించారు.

**సంపన్నులు ఆక్రమిస్తే కన్నెత్తి చూడరా**

ఖమ్మం నగరంలో ఎన్నెస్పి స్థలాలతో పాటు ప్రభుత్వ భూములను సంపన్నులు ఆక్రమిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఫిర్యాదులు చేసినా ఆ వైపు ఎందుకు కన్నెత్తి చూడటం లేదని హేమంతరావు ప్రశ్నించారు. పేదలు ఆక్రమిస్తే బలవంతంగా, దౌర్జన్యంగా అక్కడి నుంచి తొలగించారని పేదల తొలగింపుకు కారణమైన వ్యక్తులే ఆ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇస్తుంటే కనిపించడం లేదా, లేక సంపన్నులకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఖమ్మం ఎన్నెస్పి ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకో లేదు. తగు చర్యలు తీసుకోక పోతే పేదలను సమీకరించి అక్రమిస్తామని హేమంతరావు హెచ్చరించారు. నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు మాదినేని రమేష్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, మాచర్ల భారతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి , పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు శాఖమూరి శ్రీనివాసరావు, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, శ్రవణ్, చింతల రమేష్, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కి అందజేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలోని శాఖ గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా ఎర్రుపాలెం, మధిర, మడుపల్లి శాఖ గ్రంథాలయాలను సందర్శించి గ్రంథాలయ భవనాలు, మౌలిక సదుపాయాలు, పాఠకులకు అందుతున్న సేవలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి గ్రంథాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని అభివృద్ధి అవసరాలను స్వయంగా పరిశీలించారు.ఎర్రుపాలెం శాఖ గ్రంథాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్, కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, ఇతర నాయకులు గ్రంథాలయం లోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, కిటికీల ఏర్పాటు, భవనానికి పెయింటింగ్, విద్యుత్ సౌకర్యాల కల్పన వంటి అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్, అందుబాటులో ఉండే నిధులను బట్టి దశలవారీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.మధిర పట్టణ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించిన ఎం.డి. ఖాదర్ బాబా, తాజా స్టడీ మెటీరియల్, ఉద్యోగ, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు, వారపత్రికలు, మ్యాగజైన్లు, సాధారణ విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు భవనానికి మరమ్మతులు, పెయింటింగ్ తదితర అంశాలను పరిశీలించి, అందుబాటులో ఉండే నిధులను బట్టి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించి గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మడుపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ భవనం, ప్రాంగణం, పాఠకులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా, గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి తాజా స్టడీ మెటీరియల్, కొత్త పుస్తకాలు, ఉద్యోగ, పోటీ పరీక్షల మెటీరియల్, దినపత్రికలు, వారపత్రికలు, మ్యాగజైన్లు, సాధారణ విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు, గ్రంథాలయ భవనానికి మరమ్మతులు, పెయింటింగ్, ప్రహరీ గోడ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని సభ్యులు కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ గ్రంథాలయంలోని అన్ని సమస్యలను సానుకూలంగా పరిశీలించి, అందుబాటులో ఉండే నిధులను బట్టి దశలవారీగా అన్ని



అభివృద్ధి పనులను పూర్తి చేసి గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి శాఖ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడం జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన లక్ష్యమని, గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, పాఠకులకు నాణ్యమైన గ్రంథాలయ సేవలు, మెరుగైన అధ్యయన వాతావరణం కల్పించేందుకు అందుబాటులో ఉండే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెంలో ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు. మధిరలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు నకిరికంటి రాజేశ్వరి, షేక్ రసీదున్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు వెంకయ్య బాబు, మోదుగు బాబు, అద్దంకి మంజీరా, సాలిక సురేష్, జాకీర్ హుస్సేన్, తోట సాయి, మైలవరపు చక్రి, నాగ మురళి, గాలి ప్రసాద్ పాల్గొన్నారు. మడుపల్లిలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు నకిరికంటి రాజేశ్వరి, షేక్ రసీదున్, కాంగ్రెస్ నాయకులు ఓట్ల కృష్ణమూర్తి, చింతల రాము, ధర్మపురి నరసింహారావు, వెంకటనారాయణ, ఏసు, పోగు రామారావు, సాంబశివరావు, వెంకటేశులు, స్లీపర్ విజయ్ కుమార్, గ్రంథాలయ ఇన్చార్జి నాగలక్ష్మి , జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు వెంకయ్య బాబు, మోదుగు బాబు, అద్దంకి మంజీరా, సాలిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు - సీఐటీయూ



**నేటి శుభోదయ, చిట్యాల:** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిట్ట నగేష్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీసే విధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు పథకాలను అప్పగించడం సరికాదన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు పథకాల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ జారీ చేసిన జీవో నెం.12ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అర్హులైన కార్మికులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే మంజూరు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని చిట్యాల డిప్యూటీ తహశీల్దార్ విజయకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సుక్క నర్సింహా, మండల కార్యదర్శి వడ్డెపల్లి శంకర్, నాయకులు చిర్రబోయిన గట్టయ్య, దోర్నాల సంజీవ, గూని రమేష్, ఇస్కిళ్ల ఎల్లయ్య, జన్నాయకోడె సత్యనారాయణ, ఐతరాజు నర్సింహా, లడె రాములు, వడ్డెపల్లి నర్సింహా, దొడ్డి యాదయ్యతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 15 రోజులు కీలకమని, ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని



కోరారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నూతి సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, కోడిరెక్క ఉమాశంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్ గా ఐదోసారి మంచాల జంగయ్య ఎన్నిక

**నేటి శుభోదయ, యాదాద్రి భువనగిరి**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా ఐదోసారి మంచాల జంగయ్య ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కొండూరు ముత్యాలు, కొండూరు యాదగిరి, బైకని ఐలయ్య, బెల్లంకొండ నరసింహ, వెన్ రెడ్డి రాంరెడ్డి, కొండూరి చంద్రమ్మ, మంచాల నరసింహ, బోద్రబోయిన శ్రీను, బొద్రబోయిని ఎల్లయ్య ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మామిళ్ళ గోపాల్ రెడ్డి, కొండూరు స్వామి వ్యవహరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రైవేటు సంస్థలకు పాలు పోసి మోసపోవద్దని, ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



# ప్రపంచ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా రైతంగానికి శుభాకాంక్షలు

**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :**
తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ప్రపంచ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రం కు చెందిన నిరుపేద రైతు బచ్చలకూరి రాములు ను ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ ఘనంగా సన్మానించారు. చిన్న వయసు నుంచే ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ బీద కుటుంబంలో జన్మించిన రాములు, వ్యవసాయాన్నే నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తూ గ్రామంలో కష్టపడే రైతుగా మంచి గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. సంపద కంటే శ్రమ గొప్పదని, రైతు కష్టం వల్లే సమాజం నిలబడుతుందని మందడి ఇజ్రాయిల్ పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రాములు వంటి రైతులు యువతకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం, గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని, కష్టపడే రైతులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా బచ్చలకూరి రాములు మాట్లాడుతూ, తనలాంటి సాధారణ రైతును గుర్తించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గౌరవం తనకు మరింత



బాధ్యతను పెంచిందని అన్నారు. నిజాయితీగా శ్రమిస్తే తప్పకుండా గుర్తింపు వస్తుందని యువతకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొని రాములను అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ మందుల వెంకన్న వల్లోజు వెంకటేశ్వర్లు వల్లపు కోటయ్య ఏలూరి సత్యనారాయణ మందుల ఈదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల ఇంటివద్దకే ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సేవలు అందిస్తున్న కౌన్సిలర్



**నేటి శుభోదయ / భువనగిరి :** భువనగిరి పురపాలక 31వ వార్డు లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫిక్ అహ్మద్ ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారం లను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లకు ఎస్ఐఆర్ ఫామ్ గురించి ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఫామ్ అందజేసి ఫామ్ గురించి వివరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజార్, మైనార్టీ నాయకులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ల లో రాగి తీగలు చోరీ



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** మండలం లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో రాగి తీగలు చోరీ కి పాల్పడ్డారు. బాధిత రైతుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలలో మంగళవారం గుర్తు తెలియని దుండగలు రెండు ట్రాన్స్ ఫార్మర్ల ను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరి చేశారు.బాధిత రైతులు స్థానిక పోలీ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రైతులు సమాచారం మేరకు చోరీ జరిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ను క్షేత్ర స్థాయిలో నేలకొండపల్లి విద్యుత్ సంస్థ ఏఈ జీ.రవి పరిశీలించారు. రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. అనుమానితులు ఉంటే తమ సిబ్బంది సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది హనుమంతరావు, ' వెంకటేశ్వర్లు లు ఉన్నారు.


# సూరారం గ్రామంలో షబ్బీర్ మియా మృతికి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్





**ఖమ్మం, నేటి శుభోదయ :** సదాశివపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ పటేల్ తండ్రి షబ్బీర్ మియా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్ గారు సూరారం గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో షబ్బీర్ మియా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నజీర్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ విటల్, వార్డు సభ్యులు ఇలియాజ్, అంతయ్య, బిక్షపతి, యూసుఫొద్దీన్, తుల్జయ, మొగులయ్య గౌడ్, సంతోష్, ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు భరోసా : షబ్బీర్ అలీ



**నిజామాబాద్, నేటి శుభోదయ :** అనారోగ్యం,ప్రమాదాల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) గొప్ప అండగా నిలుస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.మంగళవారం నిజామాబాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 42 మంది లబ్దిదారులకు రూ.28 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన వారికి పారదర్శకంగా సహాయం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి సీఎంఆర్ఎఫ్ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రేజింతల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన వైభవం



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ఎమ్మెల్యే గారు ప్రార్ధనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిల ఆశిక్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ ,మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ మల్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధరెడ్డి మాజీ ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి గ్రామ పెద్దలు గడిలకృష్ణారెడ్డి నారాయణరెడ్డి రాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకర్ రెడ్డి వీరేందరరెడ్డి నర్సింలు భాస్కర్ రెడ్డి సంయుద్దీన్ బిక్షపతి గోపాల్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేతి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా





**సంగారెడ్డి, నేటి శుభోదయ :** డి.డి.ఎస్.–కె.వి.కె., మెదక్–I, జహీరాబాద్ ఆధ్వర్యంలో సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, నేల ఆరోగ్యం, పంటల నిర్వహణ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా డి.డి.ఎస్.–కె.వి.కె., జహీరాబాద్‌కు చెందిన శ్రీ ఈ. స్వామి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ (నేల శాస్త్రం), నేలలోని పోషక స్థితిని అంచనా వేయడానికి నేల పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, సాగు ఖర్చులు తగ్గి పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అలాగే, సుస్థిర వ్యవసాయం కోసం జీవామృతం మరియు పంచగవ్య తయారీ విధానం, వాటి వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు.డి.డి.ఎస్.–కె.వి.కె., జహీరాబాద్‌కు చెందిన డా. ఎన్. స్నేహలత, శాస్త్రవేత్త (పంట సంరక్షణ), వరి పంటలో ఆశించే ప్రధాన కీటకాల గురించి వివరించి, పంట ప్రారంభ దశ నుంచే సమగ్ర కీటక నిర్వహణ (IPM) పద్ధతులను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదనంగా, వివిధ పంటల్లో వేరుకుళ్లు (రూట్ డిసీజెస్) సమస్యలు, వాటి నివారణకు పంటల మార్పిడి, ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి మరియు వేరు ముంచే (Root Dipping) పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. అలాగే దశపర్ణి కషాయం మరియు పుల్లటి మజ్జిగ వంటి గో ఆధారిత సేంద్రియ ద్రావణాల తయారీ, ఉపయోగాలను వివరించారు.ఐసీఏఆర్–నార్మ్ (ICAR–NAARM) కు చెందిన యంగ్ ప్రొఫెషనల్స్ మరియు అధికారులు శ్రీమతి అనూష మరియు శ్రీమతి లలిత స్థిరమైన వ్యవసాయాభివృద్ధి మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతపై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.శ్రీ రమేష్, వ్యవసాయ అధికారి (AO), సదాశివపేట, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరియు సేంద్రీ య వ్యవసాయం గురించి వవివరించారు. శ్రీమతి సునీత, ఉద్యాన శాఖ అధికారి, ఉద్యాన పంటల అభివృద్ధికి సంబంధించిన పథకాలు మరియు రైతులకు అందుబాటులో ఉన్న సహాయాన్ని వివరించారు.మనోహర్ ఏఈఓ ప్రభుత్వ పథకాలు, ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు.సాంకేతిక సమావేశాల అనంతరం మినీ సాయిల్ టెస్ట్ కిట్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నేల ఆరోగ్యాన్ని త్వరిత గతిన అంచనా వేసే విధానాలు మరియు పోషక నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు పర్యావరణ హిత కీటక నివారణ కోసం బ్యూవేరియా (Beauveria) మరియు మెటారైజియం (Metarhizium) జీవ ఉత్పత్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వరంగల్, నేటి శుభోదయ :** ఆసుపత్రులలో పరిశుభ్రమైన వాతావరణం, అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవడం ద్వారా ప్రజలకు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను స్వయంగా పర్యవేక్షించారు.

**కీలక అంశాలపై ఆరా:**

తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలోని మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ మరియు మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు.

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు:**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి. రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రిలో ఎల్లప్పుడూ అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఆసుపత్రి ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను మెరుగుపరచాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో ఆయుర్వేద మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ఎస్.కె. ధర్మరాజ్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అనసూర్య, ఇతర వైద్య అధికారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ట్రాన్స్ఫార్మర్ లో రాగి తీగలు చోరీ

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** మండలం లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో రాగి తీగలు చోరీ కి పాల్పడ్డారు. బాధిత రైతుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలలో మంగళవారం గుర్తు తెలియని దుండగలు రెండు ట్రాన్స్ ఫార్మర్ల ను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరి చేశారు.బాధిత రైతులు స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రైతులు సమాచారం మేరకు చోరీ జరిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ను క్షేత్ర స్థాయిలో నేలకొండపల్లి విద్యుత్ సంస్థ ఏఈ జీ.రవి పరిశీలించారు. రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. అనుమానితులు ఉంటే తమ సిబ్బంది సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది హనుమంతరావు, ' వెంకటేశ్వర్లు లు ఉన్నారు.



# రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలి

## - అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్



**చింతూరు, నేటి శుభోదయ :** ఆంధ్రప్రదేశ్ లోని రైతులకు జొన్నలు, కొర్రలు,గంటెలు, మొక్కజొన్నలు, కందులు, మినుములు,బొబ్బర మొదలగు విత్తనాలు ఎరువులు పురుగు మందులు రైతులకు ఉచితంగా సరఫరా చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే వ్యవసాయ పరికరాలు టిల్లర్లు, ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, గడ్డపారలు తదితర వ్యవసాయ పరికరాలు సబ్సిడీదారులకు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ పనుల సీజన్ ప్రారంభం అయినవేళ ఏజెన్సీలో ప్రాంతంలోని ఆదివాసీలు గత సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు సరిగా దిగుబడి రాకపోవడం వల్ల దిండి గింజలు కొరతతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎంతో కష్టపడి పండించుకున్న వ్యవసాయ పంటలకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించక వ్యవసాయం చేసే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే విత్తనాలు ఎరువులు మార్కెట్లో కొనుగోలు చేసి వ్యవసాయం చేయటం రైతులకు భారంగా మారిందన్నారు. అందువల్ల ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ధరలకు ఇవ్వాలన్నారు. పండిన పంటలు వర్షంలో తడవకుండా కాపాడడానికి టార్పాలిన్ పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జాతీయ విపత్తుల చట్టం 2005 ప్రకారం ప్రత్యేక ఆదేశాలతో నిమిత్తం లేకుండా తక్షణమే క్షేత్రస్థాయిలో పంటల నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన పంటకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారంగా సాగుదారులకు ప్రభుత్వం చెల్లించాలన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు సమయానికి రైతులకు అందించటానికి, రైతుల ప్రయోజనాలు కాపాడడానికి రాష్ట్ర స్థాయిలో విత్తన చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. అలాగే పంటల భీమా పథకాన్ని జీడిమామిడి పంటతో సహా అన్ని పంటలకు వర్తింపజేయాలని కోరారు. జీడి మామిడి తోట, జిబ్రా, దబ్బ, పసుపు, కొండ చీపురు చేసుకోవడానికి ఎకరానికి 20 వేల రూపాయలు ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా గిరిజనులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే రైతుల పండించిన వ్యవసాయ పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు సి 2+50% కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధం చేయాలన్నారు.

# విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక చేయాలి

## - ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ఖమ్మం, నేటి శుభోదయ :** విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, కానిస్టేబుల్స్ సందీప్ రెడ్డి, ఆంజనేయులు నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టి కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తాం.



**మొయినాబాద్, నేటి శుభోదయ :**
ఎస్సీ కార్పొరేషన్ ఈడి పద్మతిని ఘనంగా సన్మానించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా సభ్యులు బేగరి రాజు, కొంకాని విజవ్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతులకు అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి అన్నారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ ఎస్టి కార్పొరేషన్ ఈడీ పద్మావతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి భారత రాజ్యాంగ పీఠికను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని వారికి బహుకరించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా సభ్యులు దళితులకు వెనుకబడిన కులాల యువతీ యువకులకు అన్ని విధాల ఆదుకునే ఈ విజిలెన్స్ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఎస్సీల పట్ల చిన్న చూపు చూసిన వాళ్లకు వచ్చే వాటిలో ఏమాత్రం ఇబ్బంది కలిగిన సమంత అధికారులతో కలిసి ఎస్సీ ఎస్టీలకు అండగా నిలబడతామని అన్నారు.బేగరి రాజు, కొంకాని విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో గిరి కాంత్, కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ఉప్పరి సందీప్ పాల్గొన్నారు.

# ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాసరెడ్డిని బుధవారం వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పోలీస్టేషన్ లో ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఆయన ను కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, బీజెపీ రాష్ట్ర నాయకులు చావా కిరణ్, బీఆర్ఎస్ నాయకులు వడ్లమూడి సంపత్, వడ్లమూడి వీరబాబు, గుద్దేటి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి




**ఖమ్మం, నేటి శుభోదయ :** కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ తో కలిసి తనిఖీ చేశారు. గోడౌన్‌లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదుల సీల్స్‌ను పరిశీలించారు. గోడౌన్ భద్రతకు సంబంధించిన నమోదు పుస్తకాన్ని (సెక్యూరిటీ రిజిస్టర్) తనిఖీ చేసి, విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గోడౌన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, 24 గంటల పాటు నిఘా వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ అలారం వ్యవస్థ, అగ్నిమాపక యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సెక్యూరిటీ గార్డులు, ఎన్నికల శాఖ అధికారులకు తెలిపారు.ఈ తనిఖీలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, తదితరులు వున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఆరోపణలపై బీర్ల రామ్ చందర్ బహిరంగ క్షమాపణ



**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ గాంధీ పార్కులో నిర్వహించిన మీడియా సమావేశంలో గిరిగేట్‌పల్లి గ్రామానికి చెందిన బీర్ల రామ్ చందర్ కీలక ప్రకటన చేశాడు. జూన్ 30న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. రామచంద్రారెడ్డి పై ఇందిరమ్మ ఇళ్ల విషయంలో లబ్ధిదారుల నుంచి నగదు వసూలు చేశారని తాను చేసిన ఆరోపణలపై వివరణ ఇచ్చాడు.తాను చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని, వాటిని నిరూపించలేనని బీర్ల రామ్ చందర్ అంగీకరించాడు. ఆ వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొంటూ, వాటి వల్ల ఎవరైనా అసౌకర్యానికి గురై ఉంటే అందుకు బహిరంగంగా క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపాడు.భవిష్యత్తులో సరైన ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయబోనని స్పష్టం చేశాడు. ఈ ఘటన స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో భిక్షాటన చేసే వయో వృద్ధుడు (80) బుధవారం మృతి చెంది రోడ్డు వెంట స్థానికులకు కనిపించ డంతో,స్థానిక ప్రజలు బాలు చారిటబుల్ ట్రస్ట్ బృందానికి ఫోన్ చేసి మృతుని వివరాలు తెలియ జేసారు. సమాచారం మేరకు ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు ఘటన స్థలానికి చేరుకుని వృద్ధుని కుటుంబ సభ్యులతో మాట్లాడగా వారికి అంత్య క్రియలు చేసే ఆర్థిక స్థోమత లేదని చెప్పారు.దింతో స్పందించిన బాలు మృతుడి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ సొంత ఖర్చులు వెచ్చించి ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఉచితంగా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి బాలు చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం చాటుకుంది.అంత్యక్రియల కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్ ప్రవళిక,పి.వేణు,కె.సైదులు,జి.చుక్కయ్య,కె.కాశయ్య,కె.సీ తారాములు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**ఏన్కూర్, నేటి శుభోదయ :** అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ బాల కృష్ణను ఆసుపత్రి సిబ్బంది శాలువాతో సన్మానించి, ఆయన చేతుల మీదగా కేక్ కట్ చేయించారు. అనంతరం డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎనలేనివని కొనియాడారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిం చడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశం సించారు. డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీఎస్టీ పై అవగాహన సదస్సు




**చింతూరు, నేటి శుభోదయ :** చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2017 జూలై 1 నుండి దేశవ్యాప్తంగా వస్తువులు మరియు సేవల పన్ను ( జీఎస్టీ ) అమల్లోకి రావడం తో ప్రతి సంవత్సరం జీఎస్టీ దినోత్సవం జరుపుకోవాలని, "ఒకే దేశం – ఒకే పన్ను" అనే నినాదంతో పాత పరోక్ష పన్నులన్నింటినీ కలిపి ఈ విధానాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా వ్యాపారాలు సులభతరం అయ్యాయన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగధిపతి జి.హారతి మాట్లాడుతూ భారతదేశంలో కేంద్ర పన్ను ( సి జి ఎస్ టి ), రాష్ట్ర పన్ను ( ఎస్ జి ఎస్ టి ), అంతర్రాష్ట్ర పన్ను ( ఐ జి ఎస్ టి ) అనే రకాలు ఉంటాయని,భార తదేశంలో జీఎస్టీ పన్నులకు 5 ప్రధాన శ్లాబులు 0%, 5%, 12%, 18%, మరియు 28% సామాన్య వినియోగదారుల కొరకు వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, డా.వై. పద్మ, డా. కె. శకుంతల,ఎమ్. నాగమోహన్ రావు,ఆర్.మౌనిక, ఎన్ ఆనంద్, బి.శ్రీనివాసరావు, జి. సాయికు మార్,కేవెల్ లక్ష్మీప్రసన్న కుమారి, ఆర్. కిరణ్మయి, కె. కీర్తి అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ భూములపై కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా జెసిబిలతో రైతుల పంటపై దౌర్జన్యం

**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** ఫ్యూచర్ సిటీ పేరుతో పేదల భూములు,లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కుర్మిద్ది,మేడిపల్లి గ్రామాల్లో రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి సాగు చేసిన పంట, విత్తనాలనుజేసీబీ లతో, తొలగిస్తున్నఅధికారులు. పోలీసులకు,రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.కోర్టు స్టే ఉన్నప్పటికీ,అధికారులు తమ భూముల్లోకి బలవంతంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడు తున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవ హారంపై స్వయంగా కాంగ్రెస్ కార్యకర్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం రైతులకు తగిన న్యాయం చేయకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని ఈ మూడు గ్రామాల ముందు ఫార్మసిటీ తర్వాత ఫ్యూచర్ సిటీ అని ప్రగాఢాలు పలుకుతున్న ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని మూడు గ్రామాల రైతాంగం ముక్కుమ్మడిగా ప్రభుత్వంపై దాడికి దిగుతా మని అన్నారు.





## సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నుండి షేక్ సుభహాన్ బహిష్కరణ - సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ

**ఖమ్మం, నేటి శుభోదయ :** సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నుండి, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) నుండి షేక్ సుబహాన్ ను బహిష్కరిస్తున్నట్లు పార్టీ డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మి నారాయణ తెలిపారు. బుధవారం ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రకటించారు. షేక్ సుబహాను ఇటీవల కాలంలో పార్టీ నిబంధనావళికి, నిర్మాణానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉద్యమానికి నష్టం జరిగే విధంగా తప్పుడు పద్ధతులకు, తప్పుడు దోరణులకు పాల్పడు తున్నాడు. అనేకసార్లు తన వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించినా తన తప్పుడు ధోరణి మార్చుకోలేదు. ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు నష్టం కలిగిస్తూ, పార్టీ ప్రతిష్టలకు భంగం కలిగించడం వలన పార్టీ బాధ్యతల నుండి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) బాధ్యతల నుండి తొలగిస్తున్నా మని ప్రకటిస్తూ సుబాన్ కు మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. పార్టీ పేరు చెప్పుకొని ఎలాంటి కార్యకలాపాలు కొనసా గించినా, పంచాయితీలు సెటిల్మెంట్లు చేసినా మాకు సంబంధం లేదని ప్రకటిస్తున్నాము. ప్రజలకు ప్రజా ఉద్యమాలకు ఆటంకం కలిగించే వ్యక్తులను ఈ పార్టీకి దూరంగా ఉంచుతామన్నారు.




ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వ్యాపారులు, అంగన్వాడీ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు షేక్ ఖాసీం, నగర కార్యదర్శి పాముల మోహన రావు, డివిజన్, నగర కమిటీల నాయకులు గోకినపల్లి మస్తాన్, శీలం సుదర్శన్, జానారెడ్డి, గంగుల శ్రీను, గౌని మోహనరావు ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గుగులోత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలో డమ్మీ అభ్యర్థితో పరీక్ష రాయించిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలో అసలు అభ్యర్థికి బదులుగా మరొకరితో పరీక్ష రాయించిన కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ కె. సాయి మంగళవారం తీర్పు వెలువరించారు.కేసు వివరాల ప్రకారం, 2019 నవంబర్ 4న నిర్వ హించిన పదో తరగతి సోషల్ స్టడీస్ పబ్లిక్ పరీక్ష సందర్భంగా కొత్తగూడెంలోని లిటిల్ బర్డ్స్ పాఠ శాలలో నిర్వహించిన తనిఖీల్లో, అసలు అభ్యర్థి తెల్లం అనిల్ స్థానంలో పూనెం సందీప్ పరీక్ష రాస్తున్నట్లు స్క్వాడ్ అధికారులు గుర్తించారు. హాల్ టికెట్‌ను పరిశీలించి అక్రమం జరిగినట్లు నిర్ధారించిన అనంతరం, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కుసుమ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు అప్పటి కొత్తగూడెం టౌన్ ఎస్సై పి. రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సేకరించిన ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, పత్రాలను పరిశీలించిన కోర్టు నిందితులపై అభి యోగాలు రుజువయ్యాయని నిర్ధారించింది. దీంతో, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివె న్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీసెస్ అండ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం, 1997లోని సెక్షన్ 8 కింద మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా, అలాగే సెక్షన్ 419 ఐపీసీ కింద ఒక సంవత్సరం జైలు శిక్ష విధించింది. ఈ రెండు శిక్షలను ఏకకాలంలో అనుభవించాలని కోర్టు తన తీర్పులో పేర్కొంది.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున




అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నార్సింగ్ అనిల్ కుమార్ వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి. రాఘవయ్య (కోర్టు డ్యూటీ ఆఫీసర్), డి. కామేశ్వరరావు సమన్వయం అందించారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరు కొనసాగించాలి

**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** యాచారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక కూలీలు పెద్ద ఎత్తున మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును కాపాడుకోవడం కోసం కార్మికుల హక్కులను కాల రాస్తే ఊరుకోమని కదం తొక్కారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే దానికోసం నూతనంగా తెచ్చిన జి రామ్ జి 2026 చట్టాన్ని రద్దు పేద ప్రజల ఆకాలి తీరుస్తున్న మహాత్మా గాంధీ పేరుతో వున్నా పాత 2005 చట్టాన్ని కోనసా గించాలనీ బిజెపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరే కంంగా వివిధ గ్రామాలల్లో నిరసనలు ర్యాలీలు చేయడం జరిగింది ఉపాధి హామీ పథకంలో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం అలిండియా కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు సింగారం కొత్తపల్లి చింతపట్ల మేడిపల్లి నందివనపర్తి మంతన్ గౌరెల్లి చౌదర్ పల్లి మాల్ గ్రామాలల్లో నిరసన ర్యాలీలు సింగారం లో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం కార్యక్రమాలు జరిగినవి ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని



క్రమంగా బలహీనపరుస్తూ, పేద కార్మికుల జీవ నాధారాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన మండిప డ్డారు. జి రామ్ జి పేరుతో పథకాన్ని మార్చడం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చాట్టం లో వున్నా లక్ష్యాలను నీరు గారుస్తుంది ఎర్రజండా పోరాటం పలితంగా వచ్చిన ఉపాధి హామీ చాట్టం గ్రామీణ పేద ప్రజల ఆకాలి తీరస్తూ అండగా వున్నా చట్టాన్ని బిజెపి ప్రభుత్వం కుట్ర బుద్ధితో చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే దానికోసం ఇప్పటికె అనేక మార్పులు చేసింది 2పూటల ఫోటోలు తీయడం వలన ఐరిస్ రకా పోవడం వలన కూలీలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి రోజుకూలీ 800 రూపాయలు ఇవ్వాలి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి బడ్జెట్ 2 లక్షల 50 వేలు పెంచాలి ఈ కార్యక్రమంలొ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కె జగన్ ప్రజా సంఘాల నాయకులు ఏ నర్సింహా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సిహెచ్ సత్యం ఎం జంగయ్య లాజర్ ఇందిరమ్మ చందు జంగయ్య రమేష్ కె జంగయ్య పరమేష్ ఐలయ్య జగన్ భూషణ్ యాదయ్య గణేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి తెలంగాణ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

**నేరేడ్ మెట్, నేటి శుభోదయ :** యోనెక్స్–సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అండర్–15 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్–2026 ఈ నెల 16 నుంచి 19 వరకు మణికొండలోని మ్యాచ్ పాయింట్ ప్రైడ్ అకాడమీలో జరగనున్నట్లు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈ నెల 13లోగా తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన అండర్–15 షట్లర్లకు ఈ చాంపియన్‌షిప్ మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చాటుకునే అవకాశం లభిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. బాలబాలికల్లో బ్యాడ్మింటన్ పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ చాంపియన్‌షిప్ ద్వారా భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో రాణించే ప్రతిభావంతులైన షట్లర్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు సామ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చిప్ప ప్రభాకర్, కార్యదర్శి పోకూరి ఆనంద్‌బాబు,



కోచ్‌తో పాటు మ్యాచ్ పాయింట్ అకాడమీ అధినేత ఎం. వేణు, సమన్వయ కమిటీ సభ్యులు పి. సాయిరెడ్డి, డి. రఘురాం, ఎం. శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు

## ప్రభుత్వ కార్యాలయంలో వేళకు రాని అధికారులపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

**షాద్నగర్, నేటి శుభోదయ :** ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం షాద్‌నగర్‌లోని నీటిపారుదల శాఖ కార్యాలయానికి పలు ప్రజా సమస్యలపై అధికారులను కలిసేందుకు వెళ్లిన ఆయనకు కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయంలో ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది హాజరు కాకపోవడాన్ని చూసి బక్కని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. షాద్‌నగర్ పరిధిలోని చెరువులు, కాలువలు మరియు ఇతర జలవనరుల ఆక్రమణల అంశంపై అధికారులతో చర్చించేందుకు వచ్చిన తనకు ఒక్క అధికారి కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించకపోతే ప్రజలకు సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. ముఖ్య అధికారులు సమయానికి కార్యాలయాలకు రాకపోతే కిందిస్థాయి సిబ్బంది పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ఆర్డీవో కార్యాలయ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించిన బక్కని, నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోందని అన్నారు. అధికారులకు ఉన్నతాధికారుల పట్ల భయం, బాధ్యత భావం కనిపించడం లేదని విమర్శించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తుంటే అధికారులు అందుబాటులో లేకపోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. సంబంధిత అధికారిని ఫోన్‌లో సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమయానికి హాజరై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బక్కని నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### - దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి

**ఖమ్మం, నేటి శుభోదయ :** కల్లు గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలిసిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత వృత్తి లో నిమగ్నమై చెట్లపై నుండి పడి మరణించిన కుటుంబాలకు, క్షతగాత్రులు అయినవారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా మంజూరైన ఇప్ప టికీ చెల్లించకపోవడం సరైనది కాదని, తక్షణం వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. బుధవారం గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన గీత పనివారల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో దండి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిదారుల కుటుంబాలు అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారని, వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. అర్హులైన గీత వృత్తిదారులకు గుర్తింపుకార్డులు, పెండింగ్లో ఉన్న కొత్త



సొసైటీలు, టిఎఫల లైసెన్సు ఇవ్వాలని, ఏజెన్సీ ఏరి యాలోని గీత వృత్తిదారులకు సొసైటీలు, టిఎఫ్టాలు ఏర్పాటు చేయాలని అన్నారు. 560 జీఓ ప్రకారం కల్లుగీత సహకార సంఘాలకు వన పెంపకానికి భూములు, షాప్ల ఏర్పాటుకు గ్రామాలలో వెయ్యి గజాలు, పట్టణాలలో 2000 గజాలు కేటా యించాలని కోరారు.గ్రామీణ అభివృద్ధి, పట్టణాభి వృద్ధి కింద నిధులు కేటాయించి వారి అభ్యు న్నతికి చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా గీత పనివార్ల సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అర్హులైన గీత కార్మి కులందరికీ కాటమయ్య కిట్స్ అందించాలని ఆయన అన్నారు. అనంతరం గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా చేబ్రోలు ఇంద్రసేనను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి దూసరీ శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, నాయకులు వేములకొండ రమేష్, అంజయ్య, తిరుపతిరావు, నాగయ్య, పార్థసారథి, విజయ్ పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో (సర్) పై అవగాహన

**రంగారెడ్డి, నేటి శుభోదయ :** విద్యానగర్ కాలనీ, బూత్ నంబర్–19 పరిధిలో బుధవారం బీఎల్వోలు,బీఎల్ఏలు ఇంటింటి ఓటరు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తలకొండపల్లి మాజీ ఉప సర్పంచ్,బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఓటరు జాబితా వివరాలను పరిశీలించి అర్హులైన ఓటర్ల నమోదు, పేర్లు, చిరునామా మార్పులు, ఇతర సవరణలపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల వివరాలను ధృవీకరించి, అవసరమైన సర్వే పత్రాలను అందజేస్తూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎల్వో యాదమ్మ, బీఎల్ఏలు, కాలనీ వాసులు ఎంకటమ్మ,శేఖర్ ,కుమార్,శ్రీలత,సరిత,పార్వతమ్మ,



రాము,కృష్ణ, సురేష్, నరేష్, పాండయ్య ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నిబద్ధతతోనే ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన ఫలితాలు

### : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయనీ, విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులు–ఉపాధ్యాయుల హాజరు, యూనిఫారాల పంపిణీ, యూడైస్ అప్‌డేట్, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీ–ప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని సూచీల్లో ఖమ్మం జిల్లా ముందంజలో నిలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. యూడైస్ వివరాలను పూర్తి స్థాయిలో నవీకరించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం, ఆలోచించడం, నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ముఖ్యంగా పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, అందరూ సంకల్పంతో పనిచేస్తే ఖమ్మం జిల్లా విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఈఓ సదానందం, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో (సర్)పై బిజెపి నాయకుల విస్తృత ప్రచారం





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ముమ్మరంగా ఓటర్ల గుర్తింపు – అక్రమ ఓట్ల తొలగింపు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల గుర్తింపు మరియు అక్రమ ఓట్ల తొలగింపు (SIR) కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది.పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే ధ్యేయంగా జరుగుతున్న ఈ డ్రైవ్‌లో బీజేపీ నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్జాల్ గ్రామంలోని (బిఎల్ఓ) చంద్రకళ, స్థానిక బీజేపీ నాయకులు సుర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అయిల్ శ్రీశైలం గౌడ్,వెంకటయ్య,మహ్మద్ సాదక్ అలీ,సుదర్శన్,తిరుమని రాఘవేందర్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,రాము,మరియు అయిల్ రాఘవేందర్ గౌడ్, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, అదే సమయంలో నకిలీ మరియు అక్రమ ఓట్లను పూర్తిగా తొలగించేలా బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయపథంలో నడిపిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఓటర్లు అందరూ తమ వివరాలను సరిచూసుకోవాలని, ఈ ప్రక్రియకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

# బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా రాము



**నిజామాబాద్, నేటి శుభోదయ :** బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా అవుసుల రామును నియమించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, చంద్రకాంత్, శ్రీలత, బగ్గలి అజయ్, లక్ష్మణ్ గౌడ్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును నమోదు చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్**



**మంథని, నేటి శుభోదయ :** సర్ కార్యక్రమంలో భాగంగా మంథని మండలంలోని అడవి సోమనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు, సవరణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సర్ విధి విధానాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడవి సోమనపల్లి గ్రామ సర్పంచ్ గట్టు దామోదర్, ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు పాగే శివశంకర్, సారయ్య, రాకేష్, ఆకూడారి మల్లేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ.డీ.ఓ.సీలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాద్, నేటి శుభోదయ :** భూగర్భ జలాలను పెంపొందించేలా సమీకృత కార్యాలయాల సముదాయంలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను నిర్మించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ భవనంలోని రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు.దీని నిర్మాణం వల్ల ఏమేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందాయి,నిర్మాణానికి అయిన వ్యయం ఎంత తదితర వివరాలను ఆరా తీశారు.ఇదే తరహాలో ఐ.డీ.ఓ.సీలోనూ అనుకూలమైన చోట రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ తరహా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల వల్ల వర్షపు జలాలు వృధా కాకుండా భూగర్భ జలాలు ఎంతో వృద్ధి చెందుతాయని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

# స్థానిక కౌన్సిలర్‌ను పక్కనపెట్టి గృహప్రవేశం నిర్వహించారంటూ చైర్‌పర్సన్‌పై గాదె వెంకటేష్ విమర్శలు





**శామీర్‌పేట, నేటి శుభోదయ :** అలియాబాద్ మున్సిపాలిటీలో స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరిస్తూ అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ ఏడో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఏడో వార్డులో గాదె మంజుల–శ్రీనివాస్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్‌కు సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వెంకటేష్ ఆరోపించారు. వార్డుకు సంబంధించిన అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధిని పక్కన పెట్టడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో కౌన్సిలర్ల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. ఏకపక్ష నిర్ణయాల వల్ల పాలకవర్గంలో అసంతృప్తి పెరుగుతోందని, పలువురు కౌన్సిలర్లు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇకనైనా వార్డులకు సంబంధించిన ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇచ్చి భాగస్వాములను చేయాలని, పారదర్శకంగా వ్యవహరించాలని గాదె వెంకటేష్ డిమాండ్ చేశారు.

# స్తంభానీ నగర్ లో మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డు విస్తరణకు మార్కింగ్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని స్తంభానీ నగర్ రోడ్డులో మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రతిపాదిత 60 అడుగుల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అధికారులు బుధవారం మార్కింగ్ చేపట్టారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన సరిహద్దులను కొలతల ఆధారంగా గుర్తించి మార్కింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టనున్న రోడ్డు విస్తరణ వివరాలను అధికారులు వివరించారు.నగరంలో భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి


- **ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించాలి**
- **మంథనిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల తనిఖీ**
- **కమాన్పూర్ లో నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని /పెద్దపల్లి, నేటి శుభోదయ :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, బోధనా పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మంథని పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆ తర్వాత కమాన్ పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాల యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలల్లో అదనపు మౌలిక వసతులు అవసరమైతే సంబంధిత ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని సక్రమంగా నింపడంలో అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరు నుంచి తప్పనిసరిగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించి, నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కమాన్ పూర్ మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, మిగిలిన రీనోవేషన్, తుదిదశ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలో కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని తహసీల్దార్ అరిఫోద్దిన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి, ఏఈ పి.ఆర్.జగదీష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో భరోసా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం






**షాద్నగర్ / పెద్దపల్లి, నేటి శుభోదయ :** మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ గృహహింస, లైంగిక వేధింపులు, కుటుంబ కలహాలు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఒకే చోట సమగ్ర సేవలు అందించేందుకు తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా సీడీఈడబ్ల్యూ (ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్)ను బుధవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శిరీష రాఘవేందర్ ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, బాలికలు మరియు ఇతర బాధితులు ఎదుర్కొంటున్న కుటుంబ, సామాజిక సమస్యలకు చట్టపరమైన సలహాలు, మానసిక పరామర్శ, కుటుంబ కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సహాయ సేవలను ఈ కేంద్రం ద్వారా అందిస్తామని తెలిపారు.బాధితులకు అండగా నిలిచే భరోసా కేంద్రంకుటుంబ విభేదాలు, గృహహింస, వేధింపులు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఎలాంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఈ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీపీ సూచించారు. సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించడం ద్వారా కుటుంబ వ్యవస్థను కాపాడటంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆమె, బాధితులకు సత్వర సహాయం అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ఆరు పోలీస్ స్టేషన్ల ప్రజలకు సేవలు షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే ప్రజలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులో ఉండే సేవలను పొందవచ్చని డీసీపీ వెల్లడించారు. మహిళల భద్రత, కుటుంబ సమస్యల పరిష్కారం, బాధితులకు మార్గదర్శకత్వం కల్పించడంలో ఈ కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సీతారాం, పోలీసు అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే భరోసా సీడీఈడబ్ల్యూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కౌన్సెలర్ ప్రసన్న లక్ష్మి , రిసెప్షనిస్ట్ అనితతో పాటు ఇతర సిబ్బంది హాజరయ్యారు..

## తీగాపూర్ గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా మామిడి నరేష్ గౌడ్



**షాద్నగర్, నేటి శుభోదయ :** షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం తీగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు.కొత్తూరు మండలంలోని తీగాపూర్ లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో తీగాపూర్ గ్రామ నూతన కమిటీ వేశారు.గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మామిడి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్,గౌరవ అధ్యక్షుడిగా అనిల్,ప్రధాన కార్యదర్శిగా పబ్బే వెంకటేష్,కార్యదర్శిగా రాజు,రవి సహ కార్యదర్శిగా ప్రవీణ్ చిటికెల,రాజు,ప్రచార కార్యదర్శిగా బండారి మనోహర్,కోశాధికారిగా ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం కల్పించిన మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

**- భారీగా పెరిగిన బోర్డింగ్, అలైటింగ్ పాయింట్లు**




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల నుండి బెంగళూరు నగరానికి ప్రయాణించే దూరప్రాంత బస్సు ప్రయాణికులకు శుభవార్త ప్రకటించారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు సులభమైన రవాణా సేవలను అందించేందుకు బెంగళూరు నగరంలో బోర్డింగ్ బస్సు ఎక్కే అలైటింగ్ దిగే పాయింట్లను సంస్థ భారీగా పెంచింది. బోర్డింగ్, అలైటింగ్ పాయింట్ వివరాలను వెల్లడించారు. దేవనహళ్లి బైపాస్, బెంగళూరు ఎయిర్పోర్ట్, టోల్ ప్లాజా, ఎలాహంక ఎస్టీమ్ మాల్, హెబ్బల్, సిబిఐ జంక్షన్ ప్యాలెస్, గుట్ట హళ్లి, ఆనందరావు జంక్షన్, కెంపెగౌడ బస్ స్టేషన్ (మెజెస్టిక్), యశ్వంతపూర్ మెట్రో స్టేషన్ పీనియా. కావున ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని టీ జి ఎస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయగలరు.

## పేదలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**



**నిజామాబాద్ జిల్లా, నేటి శుభోదయ :** పేదలు ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని,అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలు కావద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సీఎంఆర్ఎఫ్ నిధులను కేవలం 20 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని,వీటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు గడిచినా..ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు.కొత్త పెన్షన్లు లేవని,ఆరోగ్య శ్రీ బిల్లులు సరిగా రావడం లేదని మండిపడ్డారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు.రూ.500 గ్యాస్ సబ్సిడీ,ఉద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ ఏదీ అమలు కావడం లేదని విమర్శించారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ సక్రమంగా అమలవుతున్నాయని చెప్పారు.ఆరోగ్య సమస్యలు ఉన్న పేదలు తమ కార్యాలయంలో సంప్రదిస్తే ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తామన్నారు.ఉత్తమ చికిత్స అందేలా చూస్తామన్నారు.అలాగే హైదరాబాదులోని బీబీనగర్ లో గల ఏయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు ఉన్నాయని గుర్తు చేశారు.అలాగే నిమ్స్ లో చికిత్స పొందే వారికి తన ద్వారా ఎల్ఓసి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ సీట్ల కేటాయింపులో భారీ అక్రమాలు నిజం కాదు : జ్యోతి

**ఖమ్మం,, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా పరిధిలో ఇటివల జరిగిన బెస్ట్ అవైలబుల్ సీట్ల కేటాయింపులో భారీ అక్రమాలు నిజం కాదు అని ఎస్ సి, బిసి కార్పొరేషన్ ఈడి యలగందుల జ్యోతి పేర్కొన్నారు. " బెస్ట్ అవైలబుల్ సీట్ల కేటాయింపులో భారీ అక్రమాలు" అనే శీర్షికతో "నేటి శుభోదయ" దినపత్రిక లో వచ్చిన కథనం పై ఆమె స్పందించి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బెస్ట్ అవైలబుల్ సీట్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగ లేదు అని, అంతా పారదర్శకంగా జరిగినట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ కేటాయింపులకు సంబంధించి అంతా డిఈఓ పరిధిలో సీట్ల కేటాయింపులు జరిగినట్లు ఆమె తెలిపారు. కొందరు పని కట్టుకుని తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటివి నమ్మ వద్దని ఆమె తెలిపారు. తమ శాఖకు సంబంధించిన విషయంలో అన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాంటి తప్పుడు సమాచారం ఇవ్వకుండా భవిష్యత్తులో మరింత అప్రమత్తంగా ఉండి విద్యా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## డివైడర్ బ్లాకుల పనులకు శ్రీకారం

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల ఎన్టీఆర్ సర్కిల్లో ఆర్సీసీ డివైడర్ బ్లాకుల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి.ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు రహదారి భద్రతను మెరుగు పరిచే లక్ష్యంతో ఆర్సీసీ డివైడర్ బ్లాకుల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి.ప్రస్తుత పనుల్లో భాగంగా నాణ్యమైన ఆర్సీసీ డివైడర్ బ్లాకులను ఏర్పాటు చేస్తూ వాహనాల క్రమబద్ధమైన రాకపోకలకు అనుకూలంగా చర్యలు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయిన అనంతరం ట్రాఫిక్ ప్రవాహం మరింత సులభతరం కావడంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడనుంది.



## ఘనంగా జననేత అంబటి ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**షాద్నగర్, నేటి శుభోదయ** అందరినీ కలుపుకొని పోయే నాయకుడిగా, జననేతగా పేరు తెచ్చుకున్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని కొత్తూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా కార్యకర్తలు అంబటి ప్రభాకర్ను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన చేత కేక్ కట్ చేయించారు. పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అంబటి ప్రభాకర్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ, నిరంతరం కార్యకర్తలకు అండగా నిలిచే గొప్ప మనసున్న నాయకుడని కొనియాడారు.

## ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లు

- **సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**
- **హెల్ప్ డెస్క్ కేంద్రం ఆకస్మిక తనిఖీ**




**నిజామాబాద్, నేటి శుభోదయ :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్)కు సంబంధించి ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఒక్కో సర్కిల్ వారీగా ఈ హెల్ప్ డెస్క్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని,ఓటర్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కంటేశ్వర్ జోన్–4 కార్యాలయంలో కొనసాగుతున్న హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్,వివరాల నమోదు విషయంలో ఓటర్లకు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు.ఓటర్ల వివరాలను ఎలా చెక్ చేస్తున్నారు,ఏయే అంశాలను పరిశీలిస్తున్నారు తదితర వివరాలను హెల్ప్ డెస్క్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని సూచించారు.ఓటర్లు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి,నిర్ణీత గడువులోపు బూత్ లెవెల్ అధికారులకు అందించాలని సూచించారు.గడువు పొడిగింపు అంశం జిల్లా యంత్రాంగం పరిధిలో లేనందున,ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు తప్పకుండా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓలకు అందించాలని హితవు పలికారు.లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీన ప్రచురించబడే ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోతారని అన్నారు.ఓటర్ల వివరాల పరిశీలనలో ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు.బీ.ఎల్.ఓలతో పాటు ఏఈఆర్ఓ లు,ఈ.ఆర్.ఓలను కూడా సంప్రదించవచ్చని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 95శాతం ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయ్యిందని,నిజామాబాద్ నగరంలో 65 శాతం పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు.జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతుందని,ప్రతి ఓటరు గడువులోపు ఫారంలు పూరించి బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు.మ్యాపింగ్ చేసుకోని వారితో పాటు ఇంతకుముందే మ్యాపింగ్ అయిన వారు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను నింపి బీ.ఎల్.ఓకు అందించాలని సూచించారు.ఆన్లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవచ్చని అన్నారు.కాగా,ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని,ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు సరిగా లేని వారికి సైతం ఈ నెల 24వ తేదీ అనంతరం ఈ.ఆర్.ఓలు నోటీసులు అందించి హియరింగ్ నిర్వహిస్తారని,సంబంధిత ధృవీకరణ పత్రాలు పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కాగా,ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు.ఓటర్ల నుండి బీ.ఎల్.ఏలు ప్రతి రోజు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించవచ్చని అన్నారు.కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ఇతర అధికారులు ఉన్నారు.

## ఘనంగా 'కప్పతల్లి' వేడుకలు

**- వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామస్థుల ప్రత్యేక పూజలు**



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గడ్కోల్ గ్రామ వీడీసీ గ్రామ అభివృద్ధి కమిటీ – సభ్యులు మరియు గ్రామ పెద్దలు సాంప్రదాయబద్ధంగా 'కప్పతల్లి' ఆట (పూజ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పూర్వీకుల కాలం నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం, వర్షాకాలం ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వర్షాలు పడనప్పుడు వర్ష దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి ఈ 'కప్పతల్లి' ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే గ్రామ వీడీసీ సభ్యులు, యువకులు మరియు పెద్దలు అందరూ కలిసి ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో సాంప్రదాయ పద్ధతిలో కప్పతల్లిని ఆడిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ వీడీసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురిసి, చెరువులు, కుంటలు నిండాలని, వ్యవసాయ పనులు ఊపందుకొని రైతు సోదరులందరూ ఆనందంగా ఉండాలని ఈ పూజలు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ ముఖ్య సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి న గుండాల కృష్ణ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త మలిశెట్టి వెంకటేశ్వర్లు సతీమణి జయమ్మ బుధవారం మరణించింది. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం భర్త వెంకటేశ్వర్లు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు కొత్తా సీతారాములు, కనకం భద్రయ్య, తోట వీరభద్రం,కస్తూరి లక్ష్మీనారాయణ,జెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా బీజేపీ నాయకుల జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్, గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు అయిల్ ఆంజనేయులు గౌడ్, సి హెచ్ జగన్ ముదిరాజ్ ల జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు జన్మదినం జరుపుకుంటున్న అయిల్ ఆంజనేయులు గౌడ్, జగన్ ముదిరాజ్‌లకు శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమణి రాఘవేంద్ర గౌడ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఆంజనేయులు గౌడ్,జగన్ ముదిరాజ్ లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,వెంకటయ్య, రిపోర్టర్ విజయ్,శ్రీశైలం ,నరసింహ, గౌడ్,రాము, రవి,కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



**మంథని, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , పాలకవర్గ సభ్యులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం చేపడుతున్న ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులు, 4–వే రోడ్డు విస్తరణ పనులు, అలాగే నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో మంథని పట్టణం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. రోడ్ల విస్తరణ, ఆధునిక మౌలిక వసతుల కల్పనతో మంథని ఒక ఆదర్శ పట్టణంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో బస్ స్టాండ్ అభివృద్ధి పనులు జరుగుతున్నయని. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, సి.సి. రోడ్డు నిర్మాణం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, మారుపాక నిహారిక గార్లు,పెంటరి రాజు, కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, ఎరుకల రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావిలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ముగ్గురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం!

**చిన్నంబావి, నేటి శుభోదయ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా అత్యంత వేగంగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీవో ఆఫీస్) సమీపంలో రెండు బైక్‌లు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వీపనగండ్ల గ్రామానికి చెందిన నరసింహ (55), కోడేరు గ్రామానికి చెందిన నరేందర్ (23), గణేష్ (20)లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులు రోడ్డుపై పడి తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడారు.కాగా, ప్రమాదంపై సమాచారం అందుకున్న చిన్నంబావి 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శ్రీధర్, పైలట్ రాఘవేంద్రలు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు క్షతగాత్రులను అత్యవసరంగా వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం... తలకు బలమైన గాయం కావడంతో నరసింహ పరిస్థితి అత్యంత విషమంగా మారింది. దీంతో పాటు మిగతా ఇద్దరి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు అక్కడ చికిత్స పొందుతున్నారు.



## ఖమ్మం నగరంలో శునకాలతో అన్ని ఇబ్బందులే

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా కేంద్రమైన ఎస్ ఆర్ అండ్ బి జీవీఆర్, సర్దార్ పటేల్ స్టేడియంలో కుక్క ల స్వైర విహారం చేస్తున్నాయి. ముఖ్యంగా ఎస్ ఆర్ అండ్ బీజేఎన్ఆర్ గ్రౌండ్లో సాయంత్రం వేళల్లో నిత్యం వాకర్స్ తో పాటు క్రీడాకారులు అధికంగా ఉంటారు. వాకింగ్ చేసే ప్రధాన రోడ్లపై గ్రామ సింహాలు తిష్ట వేసుకొని వచ్చి పోయే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రోజురోజుకి వీటి సంతానోత్పత్తి ఎక్కువ అవుతుంది. గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో సంచరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా



చిన్న పిల్లలు అక్కడ క్రికెట్ ఆడుతుంటారు. బ్యాట్మెంటన్ వంటి ఆటలు ఆడుతుంటారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు రన్నింగ్ చేస్తూ ఉంటారు. వీటి ఆటంకం వల్ల ప్రమాదాలు సంభవించక ముందే వీటిని అరికట్టాలని వాకర్స్ క్రీడాకారులు



సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో కూడా ఈ గ్రామ సింహాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గ్రామీణాభివృద్ధికి విశిష్ట సేవలు అందించిన ఈఈ రాములకు ఘన సన్మానం

**కేశంపేట, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) శ్రీ రాములు పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ విరేష్, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొని రాములు గారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,,,ప్రభుత్వ సేవలో ఎన్నో సంవత్సరాల పాటు నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తూ గ్రామీణాభివృద్ధికి విశేష సేవలందించిన అధికారి రాములు అని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,,, పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి




ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని అన్నారు. రాములు గారి అనుభవం భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు రాములు గారికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి పదవీ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఆక్రమణదారు నుంచి నా భూమిని రక్షించాలి

- **మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయంలో చొరవ తీసుకోవాలి**
- **అధికారులకు మొరపెట్టుకుంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు బడితెల రామయ్య**

**మంథని, నేటి శుభోదయ :** తన ఇంటిని అనుకుని ఉన్న తన సొంత స్థలాన్ని మారుపాక రమేష్, అనే వ్యక్తి దురాక్రమణ చేసి తనను చంపుతానని బెదిరిస్తున్నాడని బడితెల రామయ్య (83) సంవత్సరాల రిటైర్డ్ ఉపాధ్యాయుడు వృద్ధుడు మొరపెట్టుకున్నాడు. బుధవారం మంతిని డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను మంథని మునిసిపల్ పరిధిలోని పోచమ్మ వాడలో నివసిస్తున్నానని, తన ఇంటికి దక్షిణం వైపు నివాసం ఉంటున్న వ్యక్తి తన భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసి గోడలు, గేటు ఏర్పాటు చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన స్థలాన్ని దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆయనని నిస్సాహాయతను వ్యక్తం చేశారు. తాను ఎవరితోనూ ఎన్నడు వివాదములు కలిగిలేనని అలాంటి తనపై వారు దురుసుగా ప్రవర్తించడం తనను మానసిక ఒత్తిడికి గురిచేస్తుందని ఆయన తెలిపారు. ఆక్రమణదారుని చర్యల వలన తన స్థిర నివాసానికి గోడ పగుళ్లు వచ్చి నీరు లోపలికి ప్రవహిస్తుండడం ఇబ్బందిగా మారిందన్నారు. తనను మారినాయుధాలతో బెదిరించిన విషయమై ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ విషయంలో గతంలో మానవ హక్కుల సంఘమును సంప్రదించగా వారు జిల్లా ఎస్పీ మంథని సీఐని




అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించమని చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. తన స్థలంలో పైప్ లైన్ తీసాడని అలాగే అక్రమంగా గోడ నిర్మించి గేటు పెట్టాడని మున్సిపల్ అధికారులు నిర్ధారించినప్పటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తన స్థలాన్ని ఆక్రమణదారుని చెర నుంచి విడిపించి తనకు అప్పగించాలని సంబంధిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తాను ఎదుర్కొంటున్న మాసిక ఆవేదనకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్. మంథని ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఈ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు. చొరవ తీసుకొని నా భూమిని నాకు ఇప్పించగలరని బాధితుడు బడితెలా రామయ్య, కోరారు.

# ఈహెచ్ఎస్ ద్వారా పెన్షనర్లకు వైద్యసాయం




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా పెన్షనర్లకు వైద్యసాయం త్వరలోనే సాకారం అవుతుందని, ఆసుపత్రులు, వివిధ వ్యాధులకు ప్యాకేజి నిర్ణయించాల్సి ఉందని ఈహెచ్ సిటి సభ్యులు, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు తెలిపారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)జిల్లా కార్యాలయం కృషిభవన్ లోజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సైదులు నగదు రహిత వైద్యం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల చిరకాల కోరిక, అది త్వరలోనే అమలు లోకి వస్తున్నదని, అనేక అనుమానాలు, చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని త్వరలోనే పరిష్కరించుకొని ముందుకు పోదాం అన్నారు.హెల్త్ స్కీమ్ ప్రీమియంగురించి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఇంకా ఏమైనా అనుమానాలు, సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషిచేస్తానని దేవరకొండ సైదులు తెలిపారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ అవకతవకలు లేకుండా పెన్షనర్లకు అవసరమైన వైద్యం ఈహెచ్ఎస్ ద్వారా అందేలా చూడాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పెన్షనర్లు మరియు జిల్లా గ్రంధాలయ సంస్థలో పనిచేసిన పెన్షనర్లకు కూడా ఈహెచ్ఎస్ లో భాగస్వాములు చేయాలని కోరారు.ఫ్యామిలీ మరియు సర్వీస్ పెన్షన్ తీసుకుంటున్న పెన్షనర్లకు, భార్యాభర్తల పెన్షనర్లకుఒక ప్రీమియం మాత్రమే మినహాయించాలని, ప్రీమియం మినహాయింపులు, వైద్య చికిత్సల ఖర్చులు పారదర్శకంగా ఉండాలని, ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు పూర్తిస్థాయిలో అనుమతించాలని పరిశ పుల్లయ్య తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విమేరి ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యానారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి తాడి అంజలి, కనపర్తి నాగ ప్రసాద్ తో పాటు వైకమల, చీదిరాల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, హమీద్, సుధాకర్, అబ్దుల్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి : చామకూర మల్లారెడ్డి



**శామీర్ పేట, నేటి శుభోదయ :** గ్రామ దేవతల ఆలయాలు ప్రజల విశ్వాసానికి ప్రతీకలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సామరస్య భావాలను మరింత బలోపేతం చేస్తాయని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట డివిజన్ తుంకుంట పరిధిలోని పోతాయిపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి ఆలయ అభివృద్ధి, గ్రామ సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. పురాతన ఆలయాల పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్లారెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. 1ఎస్ ఎమ్ పి టి 4 భక్తులతో కలిసి రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

# సైబర్ జాగ్రుకత దినోత్సవం, డాక్టర్స్ డే సందర్భంగా ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం




**సంగారెడ్డి, నేటి శుభోదయ :** వైద్యులు, వైద్య విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి – తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి.జూలై నెల మొదటి బుధవారం – సైబర్ జాగ్రుకత దినోత్సవం, డాక్టర్స్ డే ను పురస్కరించుకుని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ సంయుక్తంగా ఈ రోజు తేది: 01-07-2026 ఉదయం సంగారెడ్డి పట్టణంలోని ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో వైద్యులు, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై #CyberSafeDoctor అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం వైద్యులు పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, నకిలీ పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారుల పేరుతో జరిగే మోసాలు, ఫిషింగ్ లింకులు, ఓటీపీ, కేవైసీ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, నకిలీ మొబైల్ యాప్‌ల ద్వారా జరిగే మోసాలకు ఎక్కువగా గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల పెరుగుతున్న బాస్ స్కామ్ (Boss Scam) పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాస్ స్కామ్‌లో సైబర్ నేరగాళ్లు ఆసుపత్రి డీన్, సూపరింటెండెంట్, హెచ్‌వోడీ లేదా ఇతర ఉన్నతాధికారుల పేరుతో వాట్సాప్, ఎస్ఎంఎస్ లేదా ఇ-మెయిల్ ద్వారా సంప్రదించి అత్యవసరంగా డబ్బు పంపాలని లేదా గిఫ్ట్ కార్డులు కొనుగోలు చేయాలని కోరుతూ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఇలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినప్పుడు సంబంధిత అధికారిని నేరుగా సంప్రదించి ధృవీకరించిన తర్వాత మాత్రమే స్పందించాలని సూచించారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, వాట్సాప్ సందేశాలను నమ్మవద్దని, ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు ఖాతా వివరాలు వంటి విలువైన సమాచారాన్ని ఎవరికీ చెపవద్దని, పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థ వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించుకోవాలని సూచించారు. బలమైన పాస్‌వర్డ్లు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ (2FA) వంటి సైబర్ భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, సైబర్ మోసం జరిగిన తొలి గంట (Golden Hour)లోనే ఫిర్యాదు చేస్తే నష్టపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కె.ఎస్. రవి, ఐటీ సెల్ సీఐ నిరంజన్ రెడ్డి, సంగారెడ్డి రూరల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వినయ్ రెడ్డి, డీ4సీ బృందం, సుమారు 75 మంది వైద్యులు, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన భూముల గిరిజనులకే - తహసిల్దార్ కు నరేష్ జాదవ్ వినతిపత్రం



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండలంలోని టీఎల్ పేట రెవెన్యూ పరిధిలోని కొన్ని భూములకు సంబంధించిన అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ధారావత్ నరేష్ జాదవ్ బుధవారం మండల తహసీల్దార్ సిహెచ్ శేషగిరిరావు కు వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలోని వివరాల ప్రకారం.... సర్వే నంబర్లు 85/10/1/2, 85/8/1/1బి, 85/8/1/1ఏలకు సంబంధించిన భూముల్లో ఎజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా విక్రయాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.అదేవిధంగా, విచారణలో ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే సంబంధిత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, గిరిజన భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు..

# డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** డాక్టర్స్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లకు మెమెంటోలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. అనారోగ్య సమయంలో ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించే ప్రతి వైద్యుడు సమాజానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రెజింతల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మసూద్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, విష్ణు, జలేందర్, దిలీప్, సంగమేష్, అఖిల్, హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడేపల్లిలోనే బ్లీచింగ్ పౌడర్ చల్లారు



**ఏన్కూర్, నేటి శుభోదయ :** సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఏన్కూర్ మండలంలోని మేడేపల్లి గ్రామపంచాయతీలో గ్రామమంతా బ్లీచింగ్ పౌడర్ చల్లించే కార్యక్రమం చేపట్టడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. అయితే ఇదే సమయంలో మండలంలోని ఇతర గ్రామపంచాయతీల్లో ఇటువంటి చర్యలు కనిపించకపోవడంతో ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.వర్షాకాలంలో డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో సమానంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మేడేపల్లిలో మాత్రమే బ్లీచింగ్ పౌడర్ చల్లుతుండగా, మిగతా గ్రామపంచాయతీల్లో ఎందుకు ఈ కార్యక్రమం చేపట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు, బ్లీచింగ్ పౌడర్ చల్లింపు, దోమల నివారణ కార్యక్రమాలను అధికారులు వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ధర్నా కి సంఘీభావం తెలిపిన వై పాషా






**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం డిసిసిబి బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదురుగా డిసిసిబి బ్యాంక్ జాతీయ నాయకులు కనకం జనార్ధన్ రావు ఆధ్వర్యంలో బ్యాంకులో నూతనంగా ప్రవేశపెట్టిన క్లస్టర్ సూపర్వైజర్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ డిసిసిబి బ్యాంక్ ఉద్యోగులు బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు సంఘీభావంగా బిఆర్ టియు ఖమ్మం జిల్లా నాయకులు ఎం డి వై పాషా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ దడవాయి సంఘం మాజీ అధ్యక్షులు మోతే కుమార్, ట్రాలీ యూనియన్ నాయకులు స్వామి పాల్గొని తమ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులు, సంక్షేమానికి భంగం కలిగించే నిర్ణయాలను ఉపసంహరించుకుని, ఉద్యోగులకు అనుకూలంగా ఉన్న పాత విధానాన్ని కొనసాగించాలని డిసిసిబి యాజమాన్యాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# బాణాపురంలో రూ.1.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ఉపముఖ్యమంత్రికి బ్రహ్మరథం పట్టిన ముదిగొండ మండలం గ్రామస్తులు
- పూలవర్షం, మంగళహారతులు, గజమాలతో ఘనస్వాగతం



**ఖమ్మం, నేటి శుభోదయ :** ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం, వల్లభి గ్రామాలలో బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాణాపురం గ్రామంలో రూ. కోటి 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.రూ.1.30 కోట్లతో పనుల వివరాలు.బాణాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.1 కోటి అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రహదారుల పనులకు ఉపముఖ్యమంత్రి భూమిపూజ చేశారు.బాణాపురం నుంచి పెదమండవ ఆర్ అండ్ బి రోడ్డు వరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న 1000 ఎం ఎం సి పైప్ కల్వర్ట్ (4 విటి), రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

**అడుగడుగునా బ్రహ్మరథం జననీరాజనం!**

ఉపముఖ్యమంత్రి హోదాలో తమ గ్రామానికి విచ్చేసిన భట్టి విక్రమార్కకు వల్లభి, బాణాపురం గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటిస్తున్న క్రమంలో స్థానిక మహిళలు, అడుగడుగునా మంగళ హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ తిలకం దిద్దారు. మరి కొందరు బాణాసంచా కాలుస్తూ పండుగ వాతావరణాన్ని తలపించేలా చేశారు.గ్రామస్తులు, స్థానిక నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి డిప్యూటీ సీఎంకు భారీ గజమాలను వేసి ఘనంగా సన్మానించారు. పనుల శంకుస్థాపన నిమిత్తం గ్రామ వీధుల్లో నడుచుకుంటూ వెళ్తున్న ఉపముఖ్య మంత్రి వెంట ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళ్ళ అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఐదు ప్రత్యేక రిటైల్ దుకాణాలను ప్రారంభించిన యూరోగ్రిప్ టైర్స్..






**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** యూరో గ్రిప్ టైర్స్, టీవీఎస్ శ్రీచక్ర లిమిటెడ్‌కు చెందిన భారతదేశ ప్రముఖ ద్విచక్ర మరియు త్రిచక్ర వాహన టైర్ బ్రాండ్, తెలంగాణలోని హైదరాబాద్‌లో ఐదు కొత్త ప్రత్యేక రిటైల్ దుకాణాలను ప్రారంభించినట్లు ఈ రోజు ప్రకటించింది . వీటిలో మూడు స్టోర్లను హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ పి సి ఎల్) సహకారంతో వారి వ్యాపార భాగస్వామి ద్వారా ఫ్రాంచైజీ చేయబడ్డాయి. ఈ నూతన స్టోర్ల ప్రారంభం, భారతదేశవ్యాప్తంగా యూరోగ్రిప్ టైర్స్ తన రిటైల్ విస్తరణ వ్యూహాన్ని కొనసాగిస్తున్నట్లు సూచిస్తోంది. వీటి ద్వారా సంస్థ తన మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, కస్టమర్లకు సమగ్ర టైర్, ద్విచక్ర వాహన సంరక్షణ సేవలను ఒకే చోట అందించాలనే తన నిబద్ధతను మరోసారి చాటుతోంది. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోనీ కొండాపూర్ కూన్ హ్యుందాయ్ షోరూమ్ ప్రక్కన ఈ స్టోర్‌ను మిస్టర్. సిల్వియో మొంటానారి, డిజైన్ హెడ్, యూరోగ్రిప్–మిలాన్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మిస్టర్ టి.కె.రవి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, టీవీఎస్ శ్రీచక్ర లిమిటెడ్ మాట్లాడుతూ అధిక నాణ్యత గల ప్రోడక్టులు, సేవలను మా కస్టమర్లకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మేము ముందుకు సాగుతున్నాము. హైదరాబాద్‌లో ఈ ఐదు ప్రత్యేక రిటైల్ దుకాణాల ప్రారంభం మా విస్తరణ ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలుస్తోంది. ద్విచక్ర వాహనాల వినియోగం అధికంగా ఉన్న హైదరాబాద్, యూరోగ్రిప్ టైర్స్‌కు అత్యంత ప్రాధాన్య మార్కెట్లలో ఒకటి. ఈ కొత్త దుకాణాల ద్వారా, రైడర్లు నిపుణుల మద్దతు మరియు సేవలతో పాటు మా పూర్తి టైర్ పోర్ట్‌ఫోలియోను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయవచ్చు అని తెలిపారు.కొత్తగా ప్రారంభించిన ఈ దుకాణాల్లో యూరోగ్రిప్ టైర్స్‌కు చెందిన పూర్తి స్థాయి ప్రోడక్టుల శ్రేణి వివిధ నమూనాలు, సైజుల్లో అందుబాటులో ఉంటుంది. అలాగే, విభిన్న రకాల ద్విచక్ర వాహనాలకు అనుకూలంగా రూపొందించిన ట్యూబ్‌ల విస్తృత శ్రేణి కూడా కస్టమర్లకు లభిస్తుంది. స్కూటర్లు, కమ్యూటర్ మోటార్‌సైకిళ్లు, మిడ్–రేంజ్ పెర్ఫార్మెన్స్ బైకులు, అడ్వెంచర్ టూరింగ్ మోటార్‌సైకిళ్లు, సూపర్‌బైకులు వంటి వివిధ వాహన విభాగాల అవసరాలను తీర్చే ఉత్పత్తులను ఒకే చోట అందించడం ఈ ప్రత్యేక రిటైల్ దుకాణాల ప్రధాన లక్ష్యం. ప్రోడక్టు శ్రేణితో పాటు, ఈ ప్రత్యేక రిటైల్ దుకాణాలు ప్రొఫెషనల్ టైర్ ఫిట్‌మెంట్, టైర్ నిర్వహణ సేవలు, పంక్చర్ మరమ్మతులు, గాలి ఒత్తిడి (ఎయిర్ ప్రెజర్) తనిఖీలు వంటి సేవలు ఉన్నాయి. అవుట్లెట్లు కస్టమర్లకు వారంటీ–సంబంధిత ప్రశ్నలతో కూడా సహాయపడతాయి, ఇది సజావు మరియు నమ్మదగిన యాజమాన్య అనుభవాన్ని నిర్ధారిస్తుంది.కస్టమర్లకు స్థిరమైన, విశ్వసనీయ సేవా అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా, భారతదేశంలోని కీలక మార్కెట్లలో తన బ్రాండెడ్ రిటైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ విస్తరణ చేపట్టినట్లు కంపెనీ తెలిపింది. హైదరాబాద్, పానిపట్, బహ్రాయిచ్, లూధియానా, ఢిల్లీ మరియు అలప్పుజాలో ఇటీవల ప్రారంభించిన కొత్త దుకాణాలతో పాటు, యూరోగ్రిప్ టైర్స్ ఇప్పటికే చెన్నై, మైసూరు, పాట్నా, ఫరూఖాబాద్, అహ్మదాబాద్ మరియు రాజ్‌కోట్ నగరాల్లో కూడా రిటైల్ ఎక్స్‌పీరియన్స్ దుకాణాలను నిర్వహిస్తోంది. కొత్త స్టోర్లు కూన్ హ్యుందాయ్ షో రూమ్ పక్కన కొండాపూర్ లతోపాటుగా నగరం లోనీ ఈస్ట్ మారేడు పల్లి, ఎల్ బి నగర్ చింతల కుంట, శేరిలింగంపల్లి గోపనపల్లిలో, గుల్ మోహర్ పార్క్ కాలనీలో మీ సేవలకై సిద్ధం గా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియ జేశారు.

## డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులకు ఘన సత్కారం

- లయన్స్ క్లబ్ – శ్రీరక్ష చారిటీ సంయుక్త ఆధ్వర్యంలో సేవామూర్తులకు సన్మానం





**ఖమ్మం, నేటి శుభోదయ :** "వైద్యో నారాయణో హరి" అనే భారతీయ సంస్కృతి చెప్పిన మహోన్నత భావాన్ని ఆచరణలో నిలబెడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న ప్రముఖ వైద్యులను జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఖమ్మంలోని లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ మరియు శ్రీరక్ష చారిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరక్ష చారిటీ వ్యవస్థాపకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "రోగికి ప్రాణం పోసే ప్రతి వైద్యుడు సమాజానికి దేవుడితో సమానం. వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు, అది మానవత్వానికి చేసే గొప్ప సేవ" అని అన్నారు. వైద్యులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు, గడిపూడి జనార్దన్ రావు, నాగుల కృష్ణమూర్తి, కోలికమళ్ళ విశ్వేశ్వరరావు, టి. కృష్ణారెడ్డి, వి. వెంకయ్య తదితరులు పాల్గొని వైద్యులకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆచవరపు రాఘవరెడ్డి, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస రావు, డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, డాక్టర్ బోడగల రమేష్ బాబు, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ కుసుమరాజు రవి, డాక్టర్ కంభంపాటి నారాయణ, డాక్టర్ పేర్ల హర్షతేజ, డాక్టర్ పెరుమాళ్ల నిహాల్, డాక్టర్ అయ్యదేవర రాంబాబు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, డాక్టర్ షేక్ ఏడుకొండలు తదితర ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు చిరస్మరణీయమని, వారి సేవా తపన భావి తరాలకు ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. అనంతరం వైద్యులందరినీ శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఫోటో క్యాప్షన్లుఫోటో–1: డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్, శ్రీరక్ష చారిటీ ఆధ్వర్యంలో ఘన సత్కారం పొందిన ప్రముఖ వైద్యులు.ఫోటో–2: సభలో ప్రసంగిస్తున్న శ్రీరక్ష చారిటీ వ్యవస్థాపకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు.ఫోటో–3: కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు మరియు ఆహ్వానితులు.ఫోటో–4: ప్రముఖ వైద్యుడిని శాలువాతో సత్కరిస్తున్న లయన్స్ క్లబ్, శ్రీరక్ష చారిటీ ప్రతినిధులు.

## కొండాపూర్‌లో నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

- మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పర్యవేక్షణ



**రిలింగంపల్లి, నేటి శుభోదయ :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్‌లో కొనసాగుతున్న నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల నిర్మాణ పనులను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ ప్రాంతంలో పాత డ్రైనేజీ లైన్లు దెబ్బతినడంతో గత కొంతకాలంగా డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు హమీద్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్) అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించారు.అనంతరం పాత డ్రైనేజీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల ప్రతిపాదనను సిద్ధం చేసి అధికారుల ద్వారా మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయితే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, డాక్టర్ రమేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, మంగమ్మ, శ్రీనివాస్ రెడ్డి, అబేద్ అలీ, సంపత్, శేఖర్, రాము, చందు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత

- మసూర్ నాగరాజ్



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ న్యూ ఆఫీస్ పెట్ ప్రేమనగర్ ఏ బ్లాక్ డివిజన్ పరిధిలోనీ నిర్వహించిన కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఆర్ఐ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు ఓట్లుఅభ్యర్థులకు ఇలా చేయాలని తెలియజేశారు ప్రేమ్ నగర్ కాలనీ వాసులు ఎస్ ఐ ఆర్ ఓటర్ కార్యక్రమం నిర్వహించినప్రజలకు తెలియజేయమని ఏమనగా బిఎస్పీ నాగరాజు.మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తెలియజేశారు అదేవిధంగా, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని,నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జూలై 24వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అలాగేప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాసూర్. నాగరాజ్సయ్యద్ హర్షద్ షేక్ఇమామ్.. సయ్యద్ ఉస్మాన్. మహమ్మద్ రషీద్. మహమ్మద్ జలీల్.స్థానిక నేతలుబస్తీవాసులు పాల్గొన్నారు

## రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ లో మరిన్ని చేరికలు

- వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్..



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలుంటాయని నియోజకవర్గం సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజు వాసీలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ కు చెందిన వివిధ పార్టీ ల నుండి తెలంగాణ ఉద్యమ కారుడు షేక్ అస్లాం సమక్షంలో దాదాపు 25 మంది బుధవారం బుధవారం రోజు తెలంగాణ రక్షణ సేన పార్టీ లో చేశారు.. చేరినవారందరికి వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ తెలంగాణ రక్షణ సేన కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి లో తెలంగాణ రక్షణ సేన పార్టీ కి అందరూ మద్దతుగా నిలవాలని, రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో లావణ్య బండారి, విష్ణు చారీ, సందీప్ లు జాయిన్ అయ్యినవారు మహేష్, ప్రదీప్, రాజశేఖర్, రాజు, వజీర్, కుమార్, శ్రీనివాస్, రాజ్, సతీష్, రంగా, షేక్ వలి, హగంరాజు, బాల, తేజ, జిలాని, మురళి, రాకేష్, సలాం, మధు, వర్మ సంతోష్ లు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620